# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 296 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.14.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఫిబ్రవరి 19న కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13**

తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 1 గంటకు సమావేశం సమావేశంలో పాల్గొననున్న పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జులు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం తదితర నిర్మాణాత్మక అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించనున్న కేసీఆర్

## నేడు లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లు!



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13**

వక్ఫ్ సవరణ బిల్లు నేడు లోక్‌సభ ముందుకు రానుంది. బిల్లును సమీక్షించడానికి ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ తన నివేదికను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది. అలాగే వక్ఫ్ సవరణ బిల్లుపై జేపీసీ ఎదుట సమర్పించిన సాక్ష్యాల రికార్డును కూడా ప్రవేశపెట్టనున్నారు.కాగా ఇప్పటికే 15–11 మెజారిటీతో జేపీసీ ఆమోదించిన ఈ బిల్లు నివేదికను స్పీకర్ ఓం బిర్లాకు అందజేశారు.

## పెద్దన్నను ఆహ్వానించిన ములుగు చెల్లెమ్మ సీతక్క

### అన్నా, చెల్లి అనుబంధానికి వేదికైన రాష్ట్ర సచివాలయం



**ములుగు నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13**

సున్నితమైన మనస్తత్వం. అనుకున్నది సాధించేంతవరకు వెనకడుగు వేయని వీరత్వం. మడమ తిప్పని గుణం. ప్రజల కొరకు ప్రాణాలర్పించడానికి తెగింపుతో సిద్ధపడ్డ గుండె ధైర్యం గల విప్లవ వీర యోధురాలు మంత్రి సీతక్క, పెద్దన్న సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 15న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరు కావాలని ఆహ్వానించారు. తదనంతరం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం రూ. 2 కోట్లు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు

## తెలంగాణ అప్పుల్లో కూరుకు పోయింది నిర్మలా సీతారామన్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13**

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాజ్య సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. విభజనకు ముందు తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉండేదని, ఇప్పుడు అప్పుల్లో కూరుకుపోయిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం ఏ రాష్ట్రం పట్ల వివక్ష చూపడం లేదని ఆమె స్పష్టం చేశారు.

## ఈ పథకాల అమలుకు ప్రణాళికల




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13**

ఏపీ అసెంబ్లీ బడ్జెట్లో కొన్ని పథకాల అమలుకు శ్రీకారం చుట్టనున్నట్టు తెలుస్తోంది. సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇచ్చి 15% వృద్ధి లక్ష్యంతో బడ్జెట్ రూపకల్పన జరుగుతోంది. సూపర్సక్స్ హామీలలో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలకు కొత్త ఆర్థిక సంవత్సరంలో అమలు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 "ప్రభుత్వ అధికారిక సెలవు దినంగా" ప్రకటించాలి ది "లంబాడీల ఐక్యవేదిక









**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్ సెక్రటేరియట్ లో రాష్ట్ర "ఉప ముఖ్యమంత్రి" ది గౌ" శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిని ప్రత్యేకంగా కలిసి, బంజారా (లంబాడీల) ది ఆరాధ్యదైవం ది "సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్" వారి జయంతికి ఫిబ్రవరి 15" నాడు "ప్రభుత్వ అధికారిక సెలవు దినంగా" ప్రకటించాలని కోరుతూ, వినతి పత్రాన్ని అందించిన "లంబాడీస్ /బంజారాల ఐక్యవేదిక" LIVEది రాష్ట్ర అధ్యక్షులు ది డాక్టర్.రాజ్ కుమార్ జాదవ్ గారు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు....! ఈ సందర్భంగా అందించిన వినతిపత్రాని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ది శ్రీ భట్టి విక్రమార్క గారు తీసుకొని, రాష్ట్ర అధ్యక్షులు "డా: రాజ్ కుమార్ జాదవ్" గారిని భుజం తట్టి ఆప్యాయంగా పలకరించి ది "మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నాడు " ప్రభుత్వ అధికారిక సెలవు" దినం ప్రకటించే అంశంపైనా వెంటనే CM శ్రీ. అనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికారిక సెలవుపై "ప్రభుత్వ ఆరర్" వచ్చేలా కృషిచేస్తానని "లంబాడీల ఐక్యవేదిక నాయకులకు" హామీ ఇవ్వటం జరిగింది. వెంటనే సంబంధిత అధికారులతో సేవాలాల్ మహరాజ్ వారి జయంతికి "అధికారిక ప్రభుత్వ సెలవు దినంపై" సమన్వయం చేయాలని పక్కనే ఉన్న ""Dy CM Office అధికారులకు"" ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర ఉద్యోగుల విభాగం నాయకులు బోడ భద్రు నాయక్ గారు, ముఖ్య సమన్వయకర్త గుగులోత్ రమేష్ జాదవ్ గారు, ఉద్యోగ విభాగం రాష్ట్ర కన్వీనర్ రాందాస్ నాయక్ గారు, రాష్ట్ర ఆర్గనైజర్ కన్వీనర్ గుగులోత్ ప్రవీణ్ నాయక్,రాష్ట్ర యూత్ వింగ్ ధనావత్ నవీన్ గారు,క్రీష్ణ రాథోడ్, కైలాష్ నాయక్, రాజు నాయక్ గారు తదితరులు పాల్గొన్నారు...ఇట్లు..ప్రవీణ్ నాయక్ గుగులోత్. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ. లంబాడీల ఐక్యవేదిక, (LIVE) తెలంగాణ రాష్ట్రం.

## సమ్మక సారలమ్మల భక్తులను మినీ మేడారం జాతరకు స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క

**ములుగు నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13**

ప్రజా సేవకురాలు, ప్రజల కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన యోధురాలు, వీరులు పోరాడిన ములుగు గడ్డపై పురుడు పోసుకొని, ఆదివాసి గూడెంలో వెలుగులు నింపుతున్న దేవత మంత్రి సీతక్క. నాలుగు రోజులపాటు జరుగుతున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి స్వాగతం పలికారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ రోజు నుండి నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 20 లక్షల మంది భక్తులు సరిపడ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జరిగే జాతర పరిసరాల్లో నిరంతరం విద్యుత్ సరఫర, నాణ్యమైన వైద్య సేవలు, 24 గంటల పాటు వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల వైద్య సామాగ్రిత సంసిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా, చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ అత్రం సుగుణ , కాంగ్రెస్ పార్టీ ములుగుబ్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సీతక్క




అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్ ప్రారంభం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13**

హైదరాబాద్: గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో ఏఐ సెంటర్ ఏర్పాటుకు సంస్థ ప్రతినిధులతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. క్యాంపస్ ప్రారంభించిన అనంతరం సీఎంమాట్లాడారు. హైదరాబాద్‌తో మైక్రోసాఫ్ట్ సంస్థకు సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. భవిష్యత్ అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)దే అని సీఎం పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ కృషిలో 500 పాఠశాలల్లో ఏఐని వినియోగిస్తూ బోధన కొనసాగుతోందన్నారు.



# తండ్రి జ్ఞాపకార్థం జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలకు వాటర్ కూలర్ వితరణ.



నివాస్ న్యూస్ నర్సంపేట

తమ తండ్రి చెన్నారావుపేట వాస్తవ్యులు కీర్తిశేషులు గాదెగోని సదయ్య గౌడ్ జ్ఞాపకార్థం జెడ్పిహెచ్ఎస్ బాలుర నర్సంపేట పాఠశాలకు వారి కుమారుడు గాదెగొని రాజు గౌడ్ సంధ్య మనువలు వైభవ్ శ్రీనివాస్ గౌడ్- వైష్ణవ్ శ్రీరామ్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం కొర్ర సారయ్యకి 25000-/ విలువగల వాటర్ కూలర్ ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ మా నాన్న మాకు మార్గదర్శకులు అని ఉపాధ్యాయులను గౌరవించి చక్కగా చదువుకోవాలని మా నాన్న మా కోసం ఎంతో కష్టపడ్డారని వారి జ్ఞాపకార్థం పాఠశాలకు వాటర్ కూలర్ అందజేశానన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి గొప్పవారు అయి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు మరియు రాజు గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలో వారి చిన్న కుమారుడు చిరంజీవి విక్రమ్ నవీన్ గణేష్ ఉపాధ్యాయులు రమేష్ కుమార్ రమేష్ ముదురు రమేష్ రవికుమార్ గోపాల్ రావు బిక్షపతి బుచ్చి రాములు అభిదాత బసమ్ శైలజ బాలశర్వాణి వీరస్వామి పాల్గొన్నారు...

# రైస్ మిల్ యజమానులకు హమాలీ కార్మికులకు మధ్య కుదిరిన కూలీరెట్ల ఒప్పందం.



నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్

నర్సంపేట డిసెంబర్ 21-2024తో గతంలో యజమానులతో చేసుకున్న హమాలీ కూలీరెట్ల ఒప్పందం ముగిసినందున నూతన ఒప్పందం చేసుకొనుటకు యజమానులకు డిమాండ్ నోటీస్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఇవ్వటం జరిగినది. స్పందించిన యాజమాన్యాలు గత మూడు దఫాలుగా చర్చలు జరిగినవి, కానీ విఫలం అయినవి. చివరికి ఈరోజు రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్ ప్రధాన కార్యదర్శి సింగిరికొండ మాధవ శంకర్ గారల ఆధ్వర్యంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల సమక్షంలో మరోసారి చర్చలు జరిగి ఒక ఒప్పందానికి, అంగీకారానికి రావడం జరిగింది. గతంలో యజమానులు అన్ని రకాల పనులకు ఇచ్చిన పాత రేట్లపై 12 శాతం పెంచి ఇచ్చే విధంగా ఒప్పందం జరిగినది. అలాగే ఇట్టి ఒప్పందం డిసెంబర్ 21-2026 వరకు వర్తించును. ఈ చర్చలలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు గంధం నరేందర్, ప్రధాన కార్యదర్శి సింగిరికొండ మాధవ శంకర్, హమాలీ కార్మిక సంఘాల నాయకులు మోడెమ్ మల్లేశం, కొల్లూరి లక్ష్మీనారాయణ, ఘుంపెల్లి మునీశ్వర్, చింతం యాకన్న బొల్లి శ్రీనివాస్, సిరిపెల్లి పోషాలు, గాదం రవి, గడ్డం శ్రీనివాస్, బాస రాజేందర్, మంద మల్లయ్య, గొర్రె ప్రశాంత్, రవి, జనార్ధన్, సదయ్య, రాజు, శ్రీనివాస్, దేవన్న, లచ్చిబాబు, రవికుమార్, ఈర్ల రాజు, ఐలయ్య, చంద్రమౌళి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సెక్రటేరియట్‌లో నకిలీ ఉద్యోగాల దందా



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

చీఫ్ సెక్రటరీ పేరుతో ఉద్యోగాల ఆర్డర్ కాపీలు తయారు చేసిన కేటుగాళ్లు అపాయింట్మెంట్ ఆర్డర్ లెటర్ తీస్కుని సెక్రటేరియట్ వచ్చిన బాధితులు ఇందులో సెక్రటేరియట్ ఉద్యోగుల ప్రమేయం పై ఆరా తీస్తున్న పోలీసులు

# ఫాస్టాగ్ యూజర్లకు అలర్ట్..

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

హైదరాబాద్ : టోల్ రహదారులపై టోల్ వసూలు కోసం ఉద్దేశించిన ఫాస్టాగ్ లావాదేవీలకు సంబంధించి నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ముఖ్యంగా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఫాస్టాగ్ వినియోగదారులకు కొత్తగా '70 నిమిషాల' వ్యవధిని నిర్దేశించింది. నిర్దేశిత సమయంలో బ్లాక్‌లిస్ట్‌లోంచి వైదొలగడంలో విఫలమైతే డబుల్ ఫీజు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు జనవరి 28నే ఓ సర్క్యులర్ జారీ చేసింది.

# వివిధ శుభ కార్యములకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది



నివాస్ న్యూస్ నర్సంపేట

ఖానాపూర్ మండలం రాగంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆవూరి వెంకన్న మనవరాలు నీలిమ -సంపత్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఖానాపూర్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరే నిరోష - రాము గార్ల కుమార్తె సస్విత నూతన వస్త్ర ,ఫల పుష్పములతో ఒడినింపుట వేడుక కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేసిన

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం.రామ్మోహన్ రెడ్డి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్.నియోజకవర్గం.ఈ నెల 23వ తేదీన హైదరాబాద్ లో జరుగనున్న మక్తల్ తొలి శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి,చిట్టెం సుచరిత రెడ్డి చిన్న కుమారుడు పృథ్వీష్ రెడ్డి వివాహ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి .కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దంపతులను మరియు కల్వకుంట్ల కవిత ని ఆహ్వానిస్తూ వివాహ పత్రికను అందజేసిన చిట్టెం దంపతులు

# కుటుంబ సమేతంగా మహా కుంభమేళాకు నారా లోకేష్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

ఈ నెల 17న కుంభమేళాకు వెళ్లనున్న ఏపీ మంత్రి త్రివేణి సంగమంలో అమృత స్నానం ఆచరించనున్న లోకేష్ కుంభమేళా నుంచి కాశీ విశ్వేశ్వరుడి దర్శనానికి వెళ్లనున్న లోకేష్

# కష్టానికి ప్రత్యామ్నాయం లేదు!



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే కష్టపడాల్సిందే జేఈఈ టాపర్ మనోజ్ఞను అభినందించిన మంత్రి లోకేష్.

# మద్యం ధరలు పెంచడం కాదు విద్యా వ్యవస్థకు పెంచండి నిధులు

## రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న హెూంగార్డులకు జీతాలు ఇవ్వరా?అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు తెలంగాణ ప్రాంతంలో 16,000 మంది పైగా హెూంగార్డులు నిత్యం పని చేస్తా ఉన్నారు ప్రతి నెల 13 తారీఖు అయినా కూడా జీతాలు చెల్లించడం సిగ్గుచేటని ఆయన అన్నారు చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హెూంగార్డు ల చేతుల్లో చిన్ని గవ్వలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం మద్యంపై ఉన్న అభిమానం విద్యపై ఎందుకు లేదని ఆయన అన్నారు మద్యం రేట్లు పెంచిన మద్యం రేట్లు పెంచిన ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థకు ఎందుకు ఇప్పటివరకు మంత్రిని కేటాయించలేదు చెప్పాలని వారు డిమాండ్ చేశారు మద్యం ధరలు పెంచడం కాదు విద్యార్థులకు విద్యావ్యవస్థపై సాహిత్తుకమైన సహితుకమైన బడ్జెట్ కేటాయించి తెలంగాణ ప్రాంతాన్ని విద్యార్థులకు చక్కటి భోజనం ఆహారాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వారు అన్నారు ప్రజలను మభ్యపెడున్న రేవంత్ సర్కార్ ను ప్రజలు బొంద పెట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని ఆయన హెచ్చరించారు

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులు

భద్రాద్రి జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

మవోయిుస్టులకు మరో భారీ దెబ్బ పడింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పోలీసుల ఆపరేషన్ సక్సెస్ అయింది. జిల్లా ఎస్. పి రోహిత్ రాజ్ ఎదుట 19 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా కమాండర్ గా వ్యవహరి స్తున్న పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ మొదటి బెటాలియన్ కు చెందిన ముగ్గురు సభ్యులున్నారు. పోరాడలేక అలసిపోయా మని, సాధారణ జీవితం గడిపేందుకే లొంగిపోయి నట్లు మావోయిస్టులు చెబుతున్నారు. ఈ మేరకు జనజీవన స్రవంతిలో కలిసే మావోలకు ఆపరేషన్ చేయూత పేరిట ప్రత్యేక సరెండర్ పాలసీని కేంద్ర ప్రభుత్వం అమలుచే స్తోంది. ఇందులో భాగంగానే ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు కొంతమంది తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వారిలో సౌత్ బస్తర్ డీవీసీఎం నరోటి మనీష్ అలియాస్ ఆకాష్ ఉండగా అతనిపై రూ. 8లక్షల రివార్డు ప్రకటించింది ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం. లొంగిపో యిన వారిలో పీఎల్జీఏ మొదటి బెటాలియన్ కు చెందిన మడివి నంద, మడివి హండా , మడివి హడమ సహా పలువురు సెంట్రల్ కమిటీ మెంబర్లకు గార్డుగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు.



నందా, హండాపై 4లక్షల రివార్డు ప్రకటించింది ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం.

ఇక పలు విధ్వంసకర ఘటనల్లో కీలకపాత్ర పోషించిన 19 మంది మావోయిస్టులు ఆ పార్టీ సభ్యుల సరెండర్ లో కీలకపాత్ర పోషిస్తున్నట్లు భద్రాద్రికొత్తగూడెం పోలీస్ యూనిట్ తెలిపింది. గత ఏడాది నుంచి ఇప్పటివరకు 78 మంది మావోయిస్టుల ను సరెండర్ చేసి 64 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించింది. ఈ కార్యక్రమంలో ఓఎస్డి పరితోష్ పంకాజ్, బెటాలియన్ అధికారులు పాల్గొన్నారు.

# సమ్మక్కసారలమ్మలను దర్శించుకున్న మంత్రి సీతక్క

ములుగు జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతరైన మేడారం లో బుధవారం రాత్రి సమ్మక్క- సారలమ్మ లను తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క దర్శించు కున్నారు. ఈ సందర్భంగా వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించిన సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ రోజు నుండి నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే జాతర పరిసరాల్లో నిరం తరం విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మేడారంలో నిరంతర నాణ్యమైన వైద్య సేవలు వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ, అని వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటు లో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రంచేయించాలని తెలిపారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం



పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు చేశామని, దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించు కొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ అత్రం సుగుణ , కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో మళ్లీ కుల గణన

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

కీలక నిర్ణయం తీసుకున్న రేవంత్ ప్రభుత్వం.స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ 15వ తేదీ లోపు వెలువడుతుందని అందరూ భావించారు. కానీ, ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈ నెల 16 నుంచి 28వ తేదీ వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు జరిగే అవకాశముంది. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. స్థానిక ఎన్నికల తేదీలను ప్రకటిస్తారేమోనని అనుకున్నారు. అయితే కులగణన రీసర్వేకు నిర్ణయం తీసుకోవడం సంచలనంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వే స్పష్టంగా ఉందని .. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం రాజకీయ ప్రయోజనాలు పక్కకు పెట్టి అభివృద్ధికి మద్దతు పలకాలని పేర్లు నమోదు చేసుకోని వారికి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. కులగణనలో పాల్గొనని 3.1 శాతం మంది కోసం మరోసారి సర్వే చేపడుతున్నామని ఇప్పటికే నమోదు చేసుకున్న వారు అవసరం లేదని భట్టి విక్రమార్క ప్రకటించారు.

స్థానిక సంస్థల ఎన్నికలు అప్పుడే భట్టి

స్థానిక సంస్థల ఎన్నికలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చాకే ఎన్నికలు జరుగుతాయన్నారు. 'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై



మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్రానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం' అని అన్నారు.

పేర్లు నమోదు చేసుకోని 3.1 శాతం మంది

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టింది. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కూడా ప్రవేశ పెట్టారు. అయితే చాలా మంది వివరాలు నమోదు చేయలేదని ఉద్దేశపూర్వకంగా జనాభాను తగ్గించారని రాజకీయ నేతలు, బీసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. పదేళ్ల కిందట కేసీఆర్ సమగ్ర కుటుంబసర్వేను చేశారు. అప్పటి రికార్డులతో పోలిస్తే ఇప్పుడు జనాభా తగ్గిపోయారని..కుటుంబాలు తగ్గిపోయారని ..ఇది ఫేక్ సర్వే అంటున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం కొంత మంది ఉద్దేశపూర్వకంగానే వివరాలు ఇవ్వలేదని చెబుతోంది.

# త్వరలో మార్కెట్లోకి కొత్త ? 50 రూపాయల నోటు!

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన విడుదల చేసింది ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా, సంతకముతో కూడిన కొత్త ?50 నోటు త్వరలోనే విడుదల చేయనున్నట్లు ఆర్బీఐ బుధవారం సాయంత్రం వెల్లడించింది, ఇటీవలనే సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబర్ లోనే ఆయన గవర్నర్ బాధ్యతల ను చేపట్టారు.ఈ క్రమంలో మహాత్మా గాంధీ సిరీస్ లో కొత్త రూ.50 నోటును మార్కెట్లోకి విడుదల చేయనున్నట్టు ప్రకటించింది ఆర్బీఐ. ఇప్పుడున్న నోట్లపై మాజీ గవర్నర్ సంతకం ముద్రించి ఉంది. కొత్త నోట్లపై ప్రస్తుతం గవర్నర్ సంతకంతో వీటిని విడుదల చేసేందుకు సిద్ధమైంది. కొత్తగా ప్రింట్ చేయనున్న రూ. 50 నోటు మహాత్మా గాంధీ సిరీస్ లో భాగంగానే డిజైన్ ఉండనుంది అని ఆర్బీఐ తన ప్రకటనలో తెలిపింది. అదే విధంగా పాత నోట్ల విషయంలోనూ కీలక ప్రకటన చేసింది. కొత్త నోట్లు రానున్న వేళ పాత 50 రూపాయల నోటును వెనక్కి తీసుకుం టారా? అనే విషయంపైనా స్పష్టత ఇచ్చింది. పాత నోట్ల విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలిపింది. కొత్త నోట్లు విడుదల చేసినప్పటకీ ప్రస్తుతం ఉన్న నోట్లు కూడా మార్కెట్లో చెలామణీలోనే ఉంటాయని ఆర్బీఐ అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో వచ్చే పుకార్ల కు చెక్ పెట్టేలా ఆర్బీఐ పూర్తి క్లారిటీ ఇచ్చింది.కొత్త నోటు ఎలా ఉంటుందం టే..?ఆర్బీఐ అందించిన సమాచారం ప్రకారం కొత్త యాబై రూపాయల నోటు మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ లోనే విడుదల చేయనున్నారు.



దీనిని ఫ్లోర్ సెంట్ నీలం రంగులో డిజైన్ చేయను న్నట్టు తెలుస్తోంది. నోటు వెనుక భాగంలో రథం తోఉన్న హంపి చిత్రంతో దేశ సాంస్కఈతిక వారసత్వా న్ని ప్రతిబింబించేలా ఉంటుంది. ఈ నోటు పరిమాణం 66 మి.మీ - 135 మి.మీ ఉండనుందట.

# ఆస్తి పంపకాలు తేలాకే అంత్యక్రియలు?

## మూడు రోజులుగా ఇంటిముందు తండ్రి మృతదేహం... జాలి లేని కొడుకు కూతురు

జనగామ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

ఆస్తి కోసం తండ్రి అంత్య క్రియలను ఆపాడు ఓ కొడుకు. ఈ ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో చోటుచేసుకుంది. ఆస్తి విషయం తేలే వరకు తండ్రి మృతదేహానికి అంత్యక్రియలు చేసేది లేదంటూ పట్టుబట్టాడు. దీంతో చేసేది లేక మూడు రోజులుగా ఇంటి ముందే డెడ్ బాడీని అంత్యక్రియలు జరగకుండా ఉంచారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... వెలికట్టె యాదగిరి (55)కి ఇద్దరు భార్యలున్నారు. మొదటి భార్యకు కొడుకు రమేశ్ ఉ ండగా రెండో భార్య పద్మకు కొడుకు ఉపేందర్, కూతురు శోభారాణి ఉన్నారు. అయితే రెండో భార్య పద్మ కొడుకు ఉ పేందర్ అనారోగ్యంతో గతంలోనే చనిపోయాడు. యాదగిరికి గ్రామంలో 15 ఎకరాల భూమి ఉండగా ఐదు ఎకరాలను రమేశ్ పేరున రిజిస్ట్రేషన్ చేసి, రెండు ఎకరాలను కట్నం కింద కూతురు శోభారాణి రాసి ఇచ్చాడు. మూడు రోజులుగా డెడ్ బాడీ ఇంటి ముందే మరో మూడు ఎకరాలు అమ్మిబంగారం పెట్టారు. మిగతా ఐదు ఎకరాలను రెండో భార్య పద్మ పేరిట రాశారు. అయితే పద్మ తన పేరున ఉన్న భూమిలో మూడు ఎకరాలను అమ్మితన కూతురు శోభకు హైదరాబాద్ ఇల్లు కొనిచ్చింది. ఇదిలా ఉండగా యాదగిరి అనారోగ్యంతో 2025 ఫిబ్రవరి 10వ తేదీన చనిపోయాడు. దీంతో తన చిన్నమ్మ పద్మ పేరున ఉన్న మిగిలిన రెండు



ఎకరాల విషయం తేల్చిన తర్వాత తండ్రికి అంత్య క్రియలు చేసేది లేదని కొడుకు రమేశ్ పట్టుబట్టాడు. గ్రామస్తులు కూడా రమేశ్ కే మద్దతు పలకడంతో మూడు రోజులుగా యాదగిరి డెడ్ బాడీ ఇంటి ముందే ఉంది. చివరకు గ్రామస్తులు బుధవారం పద్మ, శోభతో మాట్లాడి వివాదాన్ని సెటిల్ చేశారు. దీంతో ఈరోజు ఎట్టకేలకు యాదగిరి అంత్యక్రియలు జరపనున్నారు.

# నారాయణ కాలేజీలో మరో విద్యార్థి ఆత్మహత్య




విశాఖ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

విశాఖపట్నం మధురవాడ పరదేశి పాలెంలో ఘటన. కాలేజీ మేడపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న చంద్ర వంశీ(17) అనే విద్యార్థి. నారాయణ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న చంద్ర వంశీ. సరిగా చదవటం లేదని లెక్చరర్ మందలించడంతో మనస్తాపం చెందిన ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.

# పాలెం వాగు ఈ ఈ కి వినతిపత్రం

## సాగు నీళ్ళు ఇవ్వాలని కోరిన ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి



నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

కచ్చులపు చందర్ రావుది ప్రభుత్వ హత్య. బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతులకు సాగు నీళ్ళు సకాలంలో రావడం లేదని గురువారం నర్సింహా మూర్తి పాలెం వాగు ప్రాజెక్ట్ ఈ ఈ జగదీష్ కు వెంకటాపురం ప్రభుత్వ విశ్రాంతి భవనం లో వినతిపత్రం అందజేశారు. పాలెం వాగు ప్రాజెక్ట్ నీళ్ళు రాక మొక్కజొన్న పంట ఎండి పోయి అప్పుల భారం తట్టుకోలేక కచ్చులపు చందర్ రావు అనే ఆదివాసీ రైతు ఆత్మ హత్య చేసుకున్నాడని ఈ ఈ కి తెలిపారు. మూడేళ్లుగా సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. ప్రధాన కాలువ కు ఉన్న తూములకు గేట్లు లేక నీరు మొత్తం వృధా అవుతోందని, తక్షణమే గేట్లు పెట్టాలన్నారు.ముప్పై ఎకరాల విస్తీర్ణం ఉన్న చిరుతపల్లి చెరువు కు ప్రధాన కాలువ నుండి తూము లేక పోవడం కారణంగా చెరువు లోకి నీళ్ళు రావడం లేదని తెలియజేసారు. చెరువు కు నీళ్ళు వచ్చే విధంగా ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరినారు. దిగువ భాగాన ఉన్న బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించాలని అన్నారు. కాలువ పైన ఎటువంటి పర్యవేక్షణ లేక పోవడం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలువ కు అడ్డు కట్టల వేయడం తో కిందికి నీళ్ళు రాక పోవడం పైన అసహనం వ్యక్తం చేశారు. నీళ్ల కోసం ప్రతియేటా పోరాటం చేయాల్సి వస్తోందని అన్నారు. మొక్క జొన్న పంట ఎండి పోయినందుకు చనిపోయిన చందర్ రావు ఆత్మ హత్య కు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఈ ఈ జగదీష్ ని డిమాండ్ చేశారు. చనిపోయిన చందర్ రావు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కోరడం జరిగింది. పిల్ల కాలువల పూడిక తీయమని నర్సింహా మూర్తి కోరగా అది తమ బాధ్యత కాదని, ఎంపిడి ఓ చేత ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా పూడిక తీపించు కోవాలని ఈ ఈ జగదీష్ సూచించారు. సత్వరమే బర్లగూడెం గ్రామపంచాయతి ఆయకట్టు రైతులకు నీళ్ళు అందేలా చూస్తానని ఈ ఈ జగదీష్ హామీ ఇచ్చారు.రైతులు ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అన్యోన్య దాంపత్యంలో అనుకోని సంఘటన భర్త కోసం ప్రాణాలను సైతం లెక్క చేయని భార్య చేతులెత్తి మొక్కాల్సిందే

నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాకు చెందిన జర్నలిస్ట్ జీవితాన్ని ప్రారంభించినవారిది మధ్య తరగతి కుటుంబ0. అతని జీవితం సాఫీగా సాగిపోతుంది. 2005లో వివాహం అయింది. ఇద్దరూ పిల్లలున్నారు. అయితే 2019లో అతని జీవితం మలుపు తిరిగింది. అనుకోని అనారోగ్య సమస్య తలెత్తింది. దీంతో ఆ కుటుంబం తల్లడిల్లి పోయింది. గుంటూరుకు చెందిన గొట్టిపాటి రామక్రిష్ణ ఒక ఛానెల్లో రిపోర్టర్‌గా జీవితాన్ని ప్రారంభించాడు. 2005లో విజయతో ఆయనకు వివాహమైంది. వీరికి ఇద్దరూ పిల్లలు కలిగిన తర్వాత అనారోగ్య సమస్య తలెత్తింది. ఎటువంటి చెడు అలవాట్లు లేకపోయిన జాండిన్ ను సరైన సమయంలో గుర్తించలేకపోవడంతో లివరర్ సిరోసిస్ కు దారి తీసింది. గుంటూరులోని పలువురు వైద్యుల వద్దకు వెళ్లిన వ్యాధి ముదిరిపోయిందని లివర్ మార్పిడి శస్త్ర చికిత్స చేయాల్సిందేని తేల్చి చెప్పేశారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన వాళ్లు కావడంతో ఆర్థికంగా భారమైన ఆపరేషన్ చేయించుకోలేని పరిస్థితి తలెత్తింది. ఒక వైపు ఆర్థిక భారం మరొక వైపు లివర్ ఇచ్చే దాతలు ఎవరన్న కోణంలో సమస్య తీవ్ర రూపం దాల్చింది. 2019లో వ్యాధిని గుర్తించిన తర్వాత ఆపరేషన్ చేయించుకునేందుకు రామక్రిష్ణ సిద్దమయ్యారు. అయితే ఆరోగ్య శ్రీలో శస్త్ర చికిత్స చేసే వెసులుబాటు అప్పటికి లేదు. సిఎం రిలీఫ్ ఫండ్ ను ఆశ్రయిద్దామంటే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో పాటు లివర్ ఇచ్చే వారికి ప్రయత్నాలు ప్రారంభించారు. రామక్రిష్ణ తల్లిదండ్రులిద్దరూ వయస్సు రిత్యా పెద్దవారు కావడంతో వారికి లివర్ ఇచ్చే అవకాశం లేకపోయింది. ఈ క్రమంలో రామక్రిష్ణ భార్య విజయ ముందుకొచ్చింది.. ఇద్దరూ ఆడపిల్లలున్నా తన భర్తను బ్రతికించుకునేందుకు ఆమె పెద్ద సాహసమే చేసింది. లివర్ ఇచ్చిన తర్వాత ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని విజయకు వైద్యులు సూచించినా ఆమె వెనక్కి తగ్గలేదు. తన కుటుంబ పెద్ద దిక్కును దక్కించుకునేందుకు ఆమె ఇక వెనక్కి





తిరిగి చూడలేదు. లివర్ ఇచ్చేందుకు సిద్దమైన విజయ హైదరాబాద్ పయనమైంది. గ్లోబల్ ఆసుపత్రిలో రామక్రిష్ణకు శస్త్రచికిత్స చేసేందుకు వైద్యులు సిద్దమయ్యారు. 2019 మే ముప్పైన విజయవంతంగా డాక్టర్లు శస్త్రచికిత్స పూర్తి చేశారు. యాభై శాతం విజయ లివర్ ను తీసి రామక్రిష్ణకు ఆపరేషన్ ద్వారా అమర్చారు. అయితే ఆపరేషన్ కు అవరమైన డబ్బులో కొంత అప్పటి ప్రభుత్వం ఇవ్వగా మరికొంత మొత్తాన్ని తమకున్న చిన్నచిన్న ఆస్తులను అమ్ముకొని పోగు చేసుకున్నారు. మరొకవైపు విజయ సోదరుడు రమేష్ కూడా తనకు చేతనైనంత సాయం చేశాడు. 2019లో ఆపరేషన్ పూర్తయిన తర్వాత క్రమంగా రామక్రిష్ణ, విజయ కోలుకున్నారు. ఇద్దరూ ఏ పని చేయలేకపోయిన జీవితాన్ని కొనసాగిస్తున్నారు. రామక్రిష్ణ మరొక చిన్న ఛానల్ లో పనిచేస్తున్నారు. ఆడపిల్లలిద్దరూ చదువుకుంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా ఆ కుటుంబంలో ఆనందానికి లోటు లేదు. భర్తకు చేదోడుగా భార్య భార్యకు ఆధారంగా భర్త కుటుంబాన్ని ముందుకు తీసుకెళు _న్నారు. ఇప్పుడిద్దరు తమ ఇద్దరి ఆడపిల్లలకు పెళ్లి చేయాలన్న సంకల్పంతోనే జీవితాన్ని కొనసాగిస్తున్నారు.

చిన్న చిన్న సమస్యలకే బలవన్మరణాలకు పాల్పడుతున్న ఎందరికో వీరిద్దరూ స్ఫూర్తి కష్టకాలంలో ఒకరికి మరొకరు తోడుగా నిలిచి ఎందరికో ఆదర్శప్రాయంగా ఈ జంట నిలిచిందనడంలో ఎటువంటి సందేహం లేదు

# శంకరసిద్ధలింగ మహారాజ్ జాతర బ్రహ్మోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.మఖ్తల్ నియోజకవర్గం నర్వ మండలంలోని రాంపూర్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ సద్గురు శరణు శంకరసిద్దాలింగ మహారాజ్ జాతర మహోత్సవాల సందర్భంగా గౌరవ మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి విచ్చేశారు. వారికి దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని, శివపార్వతుల కళ్యాణంలో పాల్గోని, అనంతరం ఎమ్మెల్యే కి వేదాశీర్వచనం తీర్థప్రసాదాలతో ఆశీర్వదించి, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ నాయకులు, రాంపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు, మఠం భక్తులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన ఎన్.హెచ్ ఉన్నతాధికారులు

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట :నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట పట్టణంలో నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్,డ్రైనేజీ,రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని నేషనల్ హైవే ఈఈ యుగంధర్ స్థానిక ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.అదేవిధంగా మూడు రోడ్ల కూడలి సమీపంలో గల మసీదు పరిసరాల్లో 50 అడుగుల మేరకు రోడ్డు ను విస్తరించాలని, డ్రైనేజీ ని కూడా అదే కొలతల పరిధిలో నిర్మించాలని సూచించారు. పట్టణంలో డ్రైనేజీ,రోడ్డు విస్తరణ పనులను గురువారం పరిశీలించారు.సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు నిర్మాణంలోని పనులను ఆయన క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు.మసీదు వద్ద కొలతల సేకరణలో వివాదం నెలకొనడంతో కొద్ది రోజుల క్రితం ముస్లిం పెద్దలు పలువురు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.మంత్రి ఆదేశాలతో నేషనల్ హైవే అధికారులు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో నాణ్యతపై పలు సూచనలు చేశారు.ప్రయాణికులు,వాహనదారుల సౌకర్యార్థం పోలీస్ స్టేషన్ మూల మలుపు వద్ద పనులకు అవసరం మేరకు విస్తరణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఆయన వెంట డీఈ బషీర్, ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వరరావు, డీఈఈ శ్రీనివాస్,ఏఈ రామిశెట్టి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# మీ ఆగడాలు పింక్ బుక్ లో రాసుకుంటున్నాం ఎమ్మెల్సీ కవిత



జనగామ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి13

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇవాళ జనగామ జిల్లాలో పర్యటించారు. ఈ సంద ర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ కార్యకర్తల పై అక్రమ కేసుల గురించి తీవ్రంగా స్పందించారు. మా కార్యకర్తలను వేధిస్తున్న వారి పేర్లను పింక్ బుక్ లో రాసుకుంటున్నామన్నారు. ట్విట్టర్ లో ఎవరైనా ఒక కామెంట్ పెడితే భయం ముఖ్యమంత్రి కి తెల్లారేకల్లా అరెస్ట్ వస్తది ఇంటికి. ఫేస్ బుక్ లో ఎవరైనా వీడియో పెడితే భయం. తెల్లారే సరికి పోలీసోళ్లు వస్తారు.అదే క్రమంలో మా కో ఆర్డినేటర్ మనోజ్ రెడ్డి పై మీద కూడా కేసులు పెట్టి తమ్ముడిని, తనను 16 రోజుల పాటు కుటుంబాన్ని, ఆయనను ఇబ్బంది పెట్టి జైలులో పెట్టడం జరిగింది. మేము కూడా చూస్తున్నాం. బీఆర్ఎస్ పార్టీ కూడా పింక్ బుక్ మెయింటైన్ చేయడం మొదలు పెడుతది. ఇబ్బం ది పడోద్దు.. ఇంతకింత తిరిగి చెల్లిస్తామని, అన్నారు. రాహుల్ గాంధీ ప్యాకెట్ లో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతాడు. రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని కాలరాసి అక్రమ కేసులు పెట్టుకుంట తిరుగుతడు. అంతా చూస్తున్నాం. లెక్కలు ఎట్లా రాయాలో మాకు తెలుసు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు.మా పై అక్రమ కేసులు పెడుతున్నారు. అది గమనిస్తూనే ఉన్నాం. మా కార్యకర్తలను కాపాడుకుంటూనే మీ లెక్కలు తీసి మేము అధికారంలోకి వచ్చాక ఇంతకింత చెల్లిస్తాం" అని హెచ్చరించారు ఎమ్మెల్సీ కవిత. జనగామ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత చేసిన పింకు బుక్ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గంలో హాట్ టాపిక్ గా మారాయి.

# మార్చి 12న భూమి మీదికి సునీత విలియమ్స్?

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ గత ఎనిమిది నెలలుగా ISSలో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. నాసా ఇప్పుడు ఆమెతో పాటు తన తోటి వ్యోమగాములను సురక్షి తంగా భూమికి తీసుకు వచ్చే దిశగా చర్యలు ముమ్మరం చేసింది. ఇందుకోసం ఈ అమెరికా అంతరిక్ష సంస్థ ఎలోన్ మస్క్‌కి చెందిన స్పేస్‌ఎక్స్ సహాయం తీసుకుంటోంది. క్రూ రొటేషన్ పేరుతో నాసా ఈ క్రూ-10? మిషన్? ప్రయో గించనుంది. ఈ నేపథ్యంలో నాసా, స్పేస్‌ఎక్స్ సంస్థలు క్రూ-10ని పంపించేందుకు పాత అంతరిక్ష నౌకను ఉపయోగించాలని నిర్ణయించాయి. అయితే ఇంతకు ముందు ఈ రెస్క్యూ మిషన్? కోసం కొత్త స్పేస్? క్రాఫ్ట్?ను ఉపయో గించాలని ప్లాన్ చేశాయి. ప్లాన్?ను మార్చుకున్న నాసా అండ్ స్పేస్?ఎక్స్:నాసా వెబ్‌సైట్ నుంచి అందిన తాజా సమాచారం ప్రకారం. ఈ మిషన్? కోసం క్రూ-10ని మార్చి 12, 2025న ప్రయోగించొచ్చు. అయితే నాసా ఈ తేదీని కూడా మార్చే అవకాశం ఉంది. ఇది ఈ మిషన్ ప్రిపరేషన్స్, ఫ్లైట్ రెడీనెస్ ప్రాసెస్ పూర్తి చేయడంపై ఆధారపడి ఉంటుంది. క్రూ-10తో కొన్ని రోజుల హ్యాండోవర్ పీరియడ్?ను పూర్తి చేసిన తర్వాత క్రూ-9 ద్వారా ఈ వ్యోమగాములు తిరిగి భూమికి చేరనున్నారు. హ్యాండోవర్ పీరియడ్?లో అంటే క్రూ-10 టీమ్ ISSకి చేరుకున్న తర్వాత ఇప్పటికే అక్కడ ఉన్న సిబ్బంది నుంచి తమ పని గురించి సమాచారాన్ని పొందుతుంది. ఇవన్నీ అనుకున్నట్లుగానే సవ్యంగా జరిగితే ఇద్దరు సిబ్బంది మధ్య సేఫ్ ట్రాన్సిషన్ జరుగుతుం ది.పాత ప్రణాళిక ఇదే!: సునీతా విలియమ్స్‌ను తిరిగి తీసుకురావడానికి నాసా, స్పేస్‌ఎక్స్ పాత ప్రణాళిక ప్రకారం. క్రూ-10 కోసం కొత్త డ్రాగన్ స్పేస్? క్రాఫ్ట్?ను లాంఛ్ చేయాల్సి ఉంది. అయితే ఇప్పుడు స్పేస్‌ఎక్స్ ఈ మిషన్ కోసం "ఎండ్యూ రెన్స్" అనే పాత డ్రాగన్‌ని పంపాలని నిర్ణయించు కుంది. అయితే కొత్త డ్రాగన్ స్పేస్?క్రాఫ్ట్? ప్రయోగానికి సిద్ధం చేసేందుకు మరింత సమయం పడుతుందని, అందుకే పాత వ్యోమనౌకను ప్రయోగించాలని నిర్ణయం తీసుకున్నట్లు నాసా తెలిపింది. ప్రణాళికలో ఈ మార్పుతో



సునీతా విలియమ్స్, ఆమె తోటి వ్యోమగాములను త్వరగా భూమికి తీసుకు రావచ్చని అమెరికా అంత రిక్ష సంస్థ భావిస్తోంది. ఇకపోతే ఈ "ఎండ్యూరెన్స్" డ్రాగన్ వ్యోమనౌక ఇప్పటి వరకు మొత్తం 3 సార్లు అంటే క్రూ-3, క్రూ-5, క్రూ-7 మిషన్?లలో ఐ ఎస్ ఎస్ కి వెళ్లింది. ఇప్పుడు నాలుగోసారి ఈ స్పేస్‌క్రాఫ్ట్ క్రూ-10తో ప్రయాణించేందుకు సిద్ధమవుతోంది. ఈ ఆపరేషన్ కోసం నలుగురు వ్యోమ గాములను సిద్ధం చేసింది,క్రూ-10 మిషన్ కమాండర్ (1) ఎన్ ఏ ఎస్ ఏ ఆస్ట్రోనాట్ అన్నే పైలట్ ఎన్ ఏ ఎస్ ఏ ఆస్ట్రోనాట్ నికోల్ అయర్స్మిషన్ స్పెషలిస్ట్జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లొరేషన్ ఏజెన్సీ జాక్సా,కి చెందిన టకుయా ఒనిషి,రష్యా అంతరిక్ష సంస్థ రోస్కో స్మోస్‌కు చెందిన కిరిల్ పెస్కోవ్. క్రూ-10 ISSకు చేరుకున్న తర్వాత క్రూ-9లో నాసాకు చెందిన నిక్ హైగ్, సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్, రష్యాకు చెందిన అలెగ్జాండర్ గోర్బునోవ్ భూమికి తిరిగి రానున్నారు. అయితే క్రూ-10 మిషన్‌ను మార్చి 12న ప్రయోగిస్తే అదే నెల చివరిలోగా సునీతా విలియమ్స్‌తో సహా ISSలో చిక్కుకున్న వ్యోమగాము లందరూ భూమికి తిరిగి వస్తారు.

# మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ మోహన్‌ను హైదరాబాద్‌లోరాయదుర్గం పోలీసుల సహకారంతో ఏపీ పోలీసులు వంశీని అరెస్ట్ చేశారు అయితే, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితుడిగా ఉన్నారు వంశీ.. అయితే, ఈ కేసుపై బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు వంశీ.. కానీ, తీర్పు రావాల్సి ఉండగానే ఎందుకు అరెస్ట్ చేస్తున్నారంటూ.. ఏపీ పోలీ సులతో వల్లభనేని వంశీ తీవ్ర వాగ్వాదానికి దిగారు. దీంతో గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ సహా 88 మందిపై కేసు పెట్టారు.. పార్టీ కార్యాల యంలో పని చేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.. ఇక, ఈ కేసులో ఈ నెల 20వ తేదీన వంశీ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ మీద తీర్పు రానుంది.ల మరోవైపు.హఠాత్తుగా ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న సత్యవర్ధన్ ఈ కేసు కు, తనకు ఏ సంబంధం లేదని కోర్టులో అఫిడవిట్ ఇవ్వడంతో ఈ కేసులో పెద్ద ట్విస్ట్ ఇచ్చినట్టు అయ్యిం ది.. మరోవైపు.. మట్టి తవ్వకాలకు సంబంధించి.. మరో కేసు కూడా వల్లభనేని వంశీపై నమోదు అయిన ట్టుగా సమాచారం.. దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక, గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై కోర్టులో కేసుని వెనక్కి తీసుకున్న సత్య వర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయినట్లు సమాచారం.. కోర్టులో పిటిషన్ సత్య వర్ధన్ ఎందుకు వెనక్కి తీసుకున్నాడు అనే దానిపైన పోలీసులు విచారణ చేపడితే.. వంశీతో పాటు అనతి అనుచరులు సత్య వర్ధన్ బెదిరించడంతో అతను కేసును వెనక్కి తీసుకున్న ట్లుగా పోలీసులకు స్టేట్‌మెంట్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది.. ఈ స్టేట్‌మెంట్ ఆధారంగానే పోలీసులు వల్లభనేని వంశీ మోహన్‌తో పాటు.. అతని అనుచరులపై కూడా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారని చెబుతున్నారు.. ఈ నేపథ్యంలోనే పోలీసు బాస్లు వంశీని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి.. విజయవాడ తరలిస్తున్నట్టుగా సమాచారం..

# ఈరోజు విద్యుత్ ఉండని సరఫరా ప్రాంతాలు



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ 14.02.2025 శుక్రవారం. ఫీడర్ నిర్వహణ కారణంగా ఈ క్రింది రంగాలలో విద్యుత్ సరఫరా లేదు ఫీడర్లు

1) 11 కెవి ఆర్టీసి కాలనీ ఫీడర్ మధ్యాహ్నం 01:00 నుండి మధ్యాహ్నం 2:30 వరకు రాంపిలీ సబ్‌స్టేషన్ నుండి

కవర్లు కవర్ చేయబడిన ప్రాంతాలు: శ్రీనివాస్ నగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, రికెల్ఫోర్డ్ స్కూల్, ఓబ్ కాలనీ, మధురా నగర్, టిపిఎస్ పుష్పా, ఎల్మోట్ కాలనీ, సిరిపురం కాలనీ, ప్రక్రమ్ కాలనీ, పిసిఆర్ ఎన్‌క్లేవ్, ఎస్ఎల్ఎన్ఆర్ ఎన్క్లేవ్, కృష్ణ రెడ్డి కాలనీ,

2) 11 కెవి రామాలయం ఫీడర్ రాంపల్లి సబ్‌స్టేషన్ నుండి మధ్యాహ్నం 03:00 నుండి 04:30 వరకు,

కప్పబడిన ప్రాంతాలు రాంపల్లి గ్రామం, ఓల్డ్ విలేజ్ రాంపిలీ, సాహితి హరా హరా హరా వెంచూట్, సుబ్‌హోమ్ ఎన్క్లేవ్, జై భవానికోలోనీ, సాయి బాబా నగర్ కాలనీ, లాక్ష్మి నగర్, వివిఎస్‌టి కాలనీ, అయప్పనగర్, రోజ్ గార్డెన్, నిల్గిర్ ఎన్క్లేవ్, సిరిక్ ఎన్క్లేవ్, సిరిక్లేవ్ లోటస్ కౌంటీ. ధన్యవాదాలు / అభినందనలు. ఎస్, మురళీకృష్ణ ఏ ఏ ఈ/ఓ పి/కీసర ఎస్ ఈ/ఓ పి/హెచ్ డి జి, డి ఈ/ఓ పి/కె ఎస్ ఆర్ ఎ డి ఈ/ ఒ పి/కె ఎస్ ఆర్ కు సమర్పించిన కాపీ.

# పలు సమస్యల పై అదనపు కలెక్టర్ వినతి పత్రం అందజేసిన టిపిటిఎఫ్ జిల్లా కమిటీ



కొత్తగూడెం న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ ను టిపిటిఎఫ్ జిల్లా కమిటీ కలసి ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని,కొత్తగూడెంలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని,గిరిజన ప్రాథమిక పాఠశాలలో స్కావెంజర్ ని నియమించాలని,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసిన టీచర్లకు రెమ్యూనరేషన్ మరియు ఐదు సిసిఎల్సి ఇవ్వాలని, ఓపెన్ స్కూల్ డ్యూటీ వేసిన టీచర్లకు 2022 నుండి ఇప్పటివరకు సంపాదిత సెలవుల ప్రిజర్వ్ చేయుటకు ఉత్తర్వులు ఇవ్వాలని,కొత్తగూడెం నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్స్ పిడిఎఫ్ రూపంలో ఇవ్వాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ నాయక్,ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజు,పత్రికా సంపాదకులు యం.రామాచారి,జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా లు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవాలకు లైన్ క్లియర్?




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

తెలంగాణలో త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవమైన చోట నోటాతో ఎన్నిక నిర్వహిం చాలనే ప్రతిపాదన ఈసారి అమలులోకి రావడం లేదని తెలుస్తుంది,స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటా చుట్టు చర్చ నడుస్తోంది. అయితే ఈ విషయంపై ఎన్నికల కమిషన్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ సారి ఏకగ్రీవ ఎన్నికలు జరిగే స్థానాల్లో నోటాను ఓ అభ్యర్థిగా పరిగణించాలని ఎన్నికల సంఘం ఆలోచన చేసినప్పటికీ..ఆ ప్రతిపా దన అమలు కావడం అసాధ్యమని తెలుస్తోంది. ఈ అంశంపై ఈసీ పలు రాజకీయ పార్టీల ప్రతినిధు లతో సమావేశం నిర్వహిం చింది. ఈ సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం, వామపక్షాలు, టీడీపీ, జనసేన పార్టీలు పాల్గొన్నాయి. పార్టీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడంతో ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకోలేకపోయింది. ఎన్నికల సంస్కృతిని మెరుగుపరిచే ఉద్దేశ్యంతో నోటాను అభ్యర్థిగా గుర్తించ డం ఓ కొత్త ప్రణాళికగా ఎన్నికల సంఘం పరిశీలిం చినా.?.దాని అమలుపై పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ప్రతిపాద నను తీవ్రంగా వ్యతిరేకిం చింది. ఏకగ్రీవ స్థానాల్లో ఓటింగ్ నిర్వహించడం భారీ ఖర్చుతో కూడుకున్న విషయమని తెలిపింది. రెండో స్థానంలో నిలిచిన అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటించడం ఉత్తమ మార్గమని అభిప్రాయం వ్యక్తంచేసింది. బీఆర్ఎస్ మాత్రం దీనికి భిన్నంగా స్పందించింది. ఏకగ్రీవం కోసం రాజకీ యంగా ఒత్తిళ్లు, బెదిరిం పులు చోటుచేసుకునే అవకాశం ఉందని నోటాను అభ్యర్థిగా కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

# గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని కొత్తగూడెంలోని విద్యా శిక్షణ కేంద్రం నందు గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ.. ఎన్నికల అధికారులందరూ శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించుకొని, ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి గారు మాట్లాడుతూ, మండల స్థాయిలో పిఓ లకు ఏపీవోలకు త్వరలోనే శిక్షణను అందిస్తామని, మండల స్థాయి అధికారులు అందరూ సంబంధిత శిక్షణను పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పంచాయతీ ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి నగిన సతీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్తగూడెం డివిజన్ మరియు భద్రాచలం డివిజన్ లో ఉన్న 409 మంది రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఈరోజు ఇక్కడ శిక్షణ జరుగుతుందని, డివిజన్ వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో సంబంధిత ఆర్వోలు మరియు ఏ ఆర్ ఓ లు జాయిన్ అయి, గ్రూపులో వారికి వచ్చేటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్, రమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, నాగరాజశేఖర్,మాస్టర్ ట్రైనీలు సాయి కృష్ణ,శ్రీనివాసరావు, చలపతి రాజు,దుర్గ శైలజ, స్వరూప్ కుమార్, బి.వి.ఎల్.కుమార్,ఆనంద్ కుమార్ స్వామి,వరప్రసాద్ పాల్గొన్నారు.

# సీతారాముల స్వామి వారిని దర్శించుకున్న పసుపులేటి వినోద్



ఒంటిమిట్ట బీబీ అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్

ఒంటిమిట్ట లో కొలువైనా శ్రీ సీతారాముల స్వామి వారిని దర్శించుకున్న పసుపులేటి వినోద్ గురువారంనాడు తన స్నేహితుల తో కలిసి సీతారాముల దర్శనం చేసుకున్నాడు ఒంటిమిట్ట శ్రీ సీతారాముల స్వామి వారు భక్తుల కి దర్శనం ఇచ్చాడు .ఈ కార్యక్రమంలో రవికుమార్‌శామీర్ బాషా చిన్న వీరయ్య ఇతర భక్తులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ పోటీకి బిఆర్ఎస్ నై



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

తెలంగాణలో ఒక గ్రాడ్యు యేట్, రెండు టీచర్స్.. ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారింది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు పోటీ చేస్తున్నా.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం ఎమ్మెల్సీ ఫైట్‌కు దూరంగా ఉంటోంది. దీంతో కారు పార్టీకి ఏమైం ది?.. ఎందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదనే చర్చ మొదలైంది. రేవంత్ ప్రభుత్వం అన్నింట్లో విఫలమైందని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఫెయిల్ అయ్యిందని విమర్శిస్తున్న బీఆర్ఎస్ పార్టీ..ఎందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదన్నది మాత్రం అంతుచిక్కడం లేదట. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు చాలా కోపంగా ఉన్నారని చెబుతున్నారు గులాబీ బాస్. ఉపఎన్నికలు వస్తే బీఆర్ఎస్‌దే విజయమంటు న్నారు. తాను కొడితే మామూలుగా ఉండదని వార్నింగ్ కూడా ఇచ్చారు. గులాబీ దళపతి మాటలు విన్న బీఆర్ఎస్ క్యాడర్‌లో ఫుల్ జోష్ కనిపిస్తోంది. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండటా న్ని మాత్రం కారు పార్టీ నేతలు, క్యాడర్ జీర్ణించు కోలేకపోతున్నార బరిలోకి దిగకపోవడానికి రీజనేంట న్నది పెద్ద క్వశ్చన్..ఎవడు కొడితే దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో అన్న రేంజ్ డైలాగ్స్ చెప్పిన కేసీఆర్.. ఎమ్మెల్సీ పోల్స్‌కు ముఖం చాటేయడంపై మాత్రం ఎవరికీ నచ్చడం లేదట. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఉత్తర తెలంగాణ కారు పార్టీకి కంచుకోటగా ఉంటోంది. ఇప్పటికీ అంతో ఇంతో పట్టుంది. ల అయినా రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్ని కల్లో పోటీ చేయకపోవడా నికి రీజనేంటో ఎవరికీ అర్థం కావడం లేదట. ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను క్యాష్ చేసుకునే అవకాశం ఉన్నా.. బరిలోకి దిగకపోవ డానికి రీజనేంటన్నది పెద్ద క్వశ్చన్‌గా మారింది.

# ఘనంగా సోలాపూర్ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా సర్కిల్ కుషాయిగూడ మహారాష్ట్ర సోలాపూర్ కార్పొరేటర్ శ్రీదేవి జాన్ అన్న ఫ్యూలరే జన్మదిన వేడుకల లో భాగంగా అక్కడికి వెళ్లి శ్రీదేవి జాన్ అన్న ఫ్యూలరే పుష్పగుచము అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణా రాష్ట్రంలోని మేడ్చల్ జిల్లా అభిమానులు. టీం తలపతి ఫ్రాన్సిస్ అండ్ టీం, పి హరి, నాల చెరువుల రాకేష్, సత్యసాయి, కరుణాకర్, చంచల సంతోష్ కుమార్, శీను ,పవన్ కుమార్, అనిల్ ,కిరణ్ ,శ్రీకాంత్. వీరు మాట్లాడుతూ సోలాపూర్ కార్పొరేటర్ శ్రీదేవి జాన్ అన్న ఫ్యూలరే అక్కడ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సమాజసేవ కార్యక్రమాలు చేస్తూ అక్కడి ప్రజలలో అభిమానాన్ని సంపాదించుకున్నారు.మన రాష్ట్రం లో వున్న కార్పొరేటర్లు వీరినీ ఆదర్శంగా తీసుకొని ముందుకు పోతే మరిఎన్నో మంచి అభివృద్ధి పనులను సులువుగా చేసుకోవచ్చు అని అభిప్రాయ పడుతున్నారు.

# వివాహ వేడుకల్లో పాలొగొన్న అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వెంకన్న నాయక్ లావుడియా రాజు నాయక్....





హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 13 ( నివాస్ న్యూస్:- ప్రతినిధి ) ఈ రోజు ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షుడు జాటోత్ కిషన్ నాయక్ అబ్బాయి వివాహము బాలాజీ గార్డెన్ ఎర్రగట్టు గుట్టలోని జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీ ఎన్ నాయక్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు యాం సాని శ్రీనివాస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా రాజు నాయక్ ట్రైబల్ సిఐ పెద్దన్న కుమార్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ యూనియన్ లీడర్ శ్రీరామ్ నాయక్ రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ మోహన్ నాయక్ సుమన్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కోశాధికారి భూక్య సిద్దు నాయక్ భూక్య శ్రావణ్ నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా నాయకులు ప్రదీప్ నాయక్ తదితరులు పాల్గొని వధూవరులను అక్షితలు వేసి ఆశీర్వదించినారు

# మహా కుంభమేళా పుణ్య యాత్రకు తరలిన వాసవి క్లబ్ బృందం






నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ వేదికగా జరుగుతున్న మహా కుంభమేళా యాత్ర కు ముక్తల్ పట్టణంలోని వాసవి సంఘము కు చెందిన 18 మంది జంటలు గురువారం తెల్లవారుజామున తరలి వెళ్లారు. వట్టం రతన్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో 36 మంది వాసవి సంఘము సభ్యులు స్పెషల్ బస్సులో మహా కుంభమేళాకు వెళ్లగా.. త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం తో పాటు వారణాసి, అయోధ్య, నైమిస్చారణ్యం తదితర పవిత్ర స్థలాలను సైతం దర్శించుకొనునట్లు తెలిపారు. కుంభమేళా తరలి వెళ్లిన వారిలో వట్టం వెంకటేశ్వర్ గుప్తా, లగిశెట్టి నరసింహస్వామి, శ్రీనివాసులు శెట్టి, సంతోష్ కుమార్, ఆంద్యాల శేషయ్య, ఆంద్యాల విజయ్, గార వెంకటేష్, గుడెబల్లూరు ప్రకాష్, కొండా వెంకటేష్, మాగనూరు రాము, గోపాల్ కిరాణం, రఘు, జ్ఞానేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# అనారోగ్యంతో విద్యుత్ శాఖ లైన్ మేన్ మృతి




అశ్వారావుపేట : అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ట్రాన్స్ కో లైన్ మేన్ ఒకరు గురువారం మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వినాయకపురం కు చెందిన రామినేని సత్యనారాయణ (54) విద్యుత్ శాఖ లో లైన్ మేన్ గా విధులు నిర్వహిస్తున్నారు.గతేడాది జరిగిన బదిలీల్లో వినాయకపురం సబ్ స్టేషన్ కు లైన్ మేన్ రాగా, విధులు నిర్వహిస్తున్న క్రమంలోనే కొద్ది రోజుల క్రితం జ్వరం,కామెర్లు వచ్చాయి. దీంతో కుటుంబీకులు హైదారాబాద్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రి కి తరలించి గడిచిన పది రోజులుగా వైద్యం చేయిస్తున్నారు.చికిత్స పొందుతున్న క్రమంలోనే పరిస్థితి విషమించి గురువారం ఉదయం మృతి చెందాడు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# శిరిడి సాయి నాథ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి ముక్తిథామం ఛైర్మన్ కొల్లి సత్యం బాబు



**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13**

సకల జనులకు దైవం ఒక్కరేనని,ఈ సర్వ జగత్తును పాలించేది లాలించేది నడిపించేది ఆ సర్వ జగద్రక్షకులేనని శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా వారి నోటినుంచి ఉద్భోధించిన అమృత ఘులికలని శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా ముక్తిథామం ఛైర్మన్ కొల్లి సత్యంబాబు అన్నారు,గాజువాక నియోజకవర్గంలో ఉన్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)73వ వార్డు పరిధిలో ఉన్న సమతా నగర్లో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయినాథ ముక్తిథామంలో గురువారం శుభ సందర్భాన్ని పురస్కారించుకుని ఆలయ ప్రధానార్చకులు కలవకొలను శ్రీనివాస్ స్వీయ నేతృత్వంలో ఆలయ అర్చకులు సర్వసిద్ధి రామకృష్ణారావు,వనమాలి శాంతారావు వర్యులు,తదితర అర్చక బృందం వేకువజాము నుంచే అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా వారికి పంచామృతాలతో అభిషేకాలు అంగరంగ వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది,అనంతరం శ్రీ సాయినాథ్ మహరాజ్ వారికి మధ్యాహ్న హారతిని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు,తథానంతరం శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా వారి ప్రియ భక్తులైన"శివ ఫైర్ వర్క్స్"అధినేత కేవీఎస్కే శ్రీమన్నారాయణ(శివ),వారి కుమారుడు సాయి కిరణ్,కుమార్తె సౌజన్య వారి ఆర్థిక సహాయంతో ఈ మహత్తరమైన గురువారం శుభ సందర్భాన్ని పురష్కరించుకుని శ్రీ సాయిబాబా వారి ప్రియమైన భక్తులకు ప్రతీ వారం వల్లే భారీ అన్నసమారాధనను ఆలయ కమిటీ అధ్యక్షులు కొల్లి సత్యం బాబు,విశ్రాంత అధ్యక్షులు,సమతా నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త నక్క లక్ష్మణరావులు సంయుక్తంగా తమ అమృత హస్తాల మీదుగా అన్నప్రసాదాన్ని పంపిణీ చేయడం జరిగింది,ఈ మహత్తరమైన వేడుకలో ప్రముఖ వైద్య నిపుణురాలు,గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ)వైద్యాధికారిణి,అమృత హస్తవాసినిగా విశేషమైన ప్రాచుర్యాన్ని పొందిన డాక్టర్.పైడి హేమలత,వినయక నగర్ ఓనర్స్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి చుక్క ఈశ్వరరావు,ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్,విశాఖ డిఫెన్స్ అకాడమీ(వీడీఏ)విద్యా సంస్థల డైరెక్టర్,శ్రీ రాఘవేంద్ర స్కూల్ కారస్పాండెంట్ బండి శ్రీనివాసరావు,స్వప్న దంపతులు,ఆలయ కమిటీ విశ్రాంత అధ్యక్షులు దుంగి లోకేంద్ర రెడ్డి,కనకేశ్వరీ దంపతులు,ముక్తిథామం వైస్ ఛైర్మన్,ప్రముఖ వ్యాపారవేత్త బొర్రా రవి శేఖర్,అన్నప్రసాద విభాగం ప్రత్యేక ప్రతినిధి పైలా రామారావు,పద్మావతి దంపతులు,కోశాధికారి పల్లి సత్యనారాయణ,ముఖ్య సలహాదారు యెన్నేటి వెంకటరమణ(వైవీ రమణ),ఆలయ కమిటీ ప్రతినిధులు ఉయ్యూరు గోపాలకృష్ణారెడ్డి,కాకి రామచంద్రరావు,ముద్దర్తి అప్పలరాజు,కొండా శ్రీనివాసరెడ్డి,గొందేశి అరుణ కుమారి,పిళ్ళా లలిత మంజూష,గొందేశి కనక రెడ్డి,డోకి శంకర్ రావు,డీఏ నాయుడు,మద్ది శంకర్ రెడ్డి,పడాల గురు నాయుడు,దంతులూరి జగన్నాథ రాజు(డీజే)దంపతులు,కొర్ల లావణ్య,బైరెడ్డి కమల(రాజీ),ముత్తైదువులు,మహిళలు,గృహిణులు,యువతీ యువకులు,భక్తులు,పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలు,మధ్యతరగతి వర్గాల ప్రజలు,తదితరులు విశేషంగా హాజరై భక్తుల హృదయ విజేతైన శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా వారి దివ్యమైన అన్నప్రసాదాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో స్వీకరించారు,ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని సాయంసంధ్య వేళలో ఆలయ కమిటీ ముఖ్య సలహాదారులు వైవీ రమణ నేతృత్వంలో శ్రీ షిర్డీ సాయిబాబా వారి ప్రియమైన భక్తురాలు,ప్రముఖ వాగ్గేయకారిణీ పిట్ట వెంకట సత్యవతి ఆధ్వర్యంలో ఆమె బృందం సభ్యులైన గాయనీ గాయకులు చింతల కళా,ప్రసాద్,బైరెడ్డి కమల(రాజీ),కొర్ల లావణ్య,తదితరులు ఆలపించిన సంకీర్తనలను మల్లేశ్వర రావు అందించిన డోలక్ సహకారంతో ఆణిముత్యాల్లాంటి మృదుమధురమైన శ్రీసాయి భక్తి గీతాలను ఎంతో మృదు మధురంగానూ మనోహరంగానూ ఆలపించారు.



# బిఆర్ఎస్ నాయకులకు కౌంటర్ కు రీకౌంటు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

## నిన్న మాజీ శాసనసభ్యులు చేసిన దొంగ ధర్నాకు ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజల ప్రెస్ మీట్ పెట్టి సమాధానం ఇవ్వడం జరిగింది







నివాస్ న్యూస్ తేదీ: 13-02-2025 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజవర్గం నారాయణఖేడ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ క్యాంప్ ఆఫీస్ మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు గతంలో బంద్రాన్ పల్లి, అనంతసాగర్,సత్యగామ, చందాపూర్, జుకల్ గ్రామల నుండి నారాయణఖేడ్ పట్టణం వరకు అసలు రోడ్డు సౌకర్యం లేకుండే కానీ గత మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల కిష్ట రెడ్డి కృషితో రోడ్డును ఏర్పాటు చేయడం జరిగింది గత పది సంవత్సరాల నుండి ఆ రోడ్డుకు కనీసం గుంతలను పూడ్చడం చతగలేదు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వనికి 10 సంవత్సరాల నుండి గాడిద పళ్ళు తోమినార భూపాల్ రెడ్డి రోడ్డును వేయకుండా గతంలో మాజీ శాసనసభ్యులు గౌరవ పట్లోళ్ల కిష్టారెడ్డి సహకారంతో గ్రామానికి రోడ్డు మరియు బస్సు సౌకర్యం కల్పించిన ఘనత దివంగత నేత ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి కి దక్కుతుంది పది సంవత్సరాల నుండి మీకు అభివృద్ధి చేయడానికి చేతకాక ఇప్పుడు నారాయణఖేడ్ నియోజకవర్గం వర్గాన్ని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అభివృద్ధి బాటలు తీసుకుపోతున్నందుకు గాను బిఆర్ఎస్ నాయకులకు గాని మాజీ శాసనసభ్యులకు మింగుడు పడతలేదు అధికారం పోయిన మత్తులో ఏం మాట్లాడుతున్నారొ మాజీ శాసనసభ్యులు గారికి అర్థమైతలేదు బిఆర్ఎస్ నాయకులే అంటున్నారు భూపాల్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ఏమో ఈయన వెంట ఉంటే గ్రామాల్లోనీ ప్రజలు మనల్ని రాళ్లతో కొడతారని అందుకని ఎంతో మంది బిఆర్ఎస్ నాయకులు ఎన్ ఆర్ ఐ గుర్రపు మచ్చేందర్ గారి వెంట వెళ్తున్నారు ఇవన్నీ తట్టుకోలేక ఏం చేయాలో తెలియక ఏదో ఒక ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పార్టీ విమర్శించడం ఎమ్మెల్యే మరియు యంపి ని విమర్శించడం ప్రజలను రెచ్చగొట్టడం చేస్తున్నారు మీరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మిమ్మల్ని నమ్మరు నీకు ఇంకోసారి అధికారం ఇవ్వరు అది ఏదో అదృష్టం కొద్ది ఎమ్మెల్యే అయినవు కానీ నీకు ఆ అర్హత కూడా లేదు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టం వచ్చినట్టు నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని దోచుకొని తిన్నావు భూ కబ్జాలు కానీ, కాంట్రాక్టర్ల వద్ద కమిషన్లు గానీ, జర్నలిస్టుల వద్ద ఇండ్ల స్థలాల కోసం లంచాలు గానీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం లంచం గాని, ఎన్నో ఏళ్ల నుండి బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు కూడా డబ్బులు ఇస్తేనే పదవి ఇస్తానని నీచపు రాజకీయం చేయలేదా భూపాల్ రెడ్డి, గ్రామాలలో మీ బిఆర్ఎస్ నాయకులు అంటున్నారు గతంలో మన మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అని తెలుస్తే చాలు కళ్యాణ లక్ష్మి మరియు సిఎంఆర్ చెక్కులను ఆపేవారు కానీ ఇప్పుడున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి గారు పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క పేదవాడికి కళ్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ చెక్కులను అందిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి గారిని పాలనను ఎంతగానో మెచ్చుకుంటున్నరు ఈ రోడ్డు సంగతి తర్వాత ఎలాగైనా త్వరలోనే ప్రభుత్వ సహకారంతో మేము రోడ్డును వేయిస్తాం, కానీ అనంతసాగర్ గ్రామంలో సిసి రోడ్డు వేయకుండానే 5 లక్షల రూపాయలను గత మాజీ సర్పంచ్ మరియు బిఆర్ఎస్ నాయకులు కలిసి దోచుకున్నారు ముందు వారితో చెప్పి ఆ రోడ్డును వేయించు నీ పక్కనే దొంగలను పెట్టుకొని వేరే వారిని దొంగ దొంగ అనడం ఎంతవరకు సమంజసం భూపాల్ రెడ్డి గారు మీకు దమ్ముంటే ప్రజల పట్ల ప్రేమ ఉంటే ఆ గ్రామంలో సీసీ రోడ్డు వేయించు, పది సంవత్సరాల నుండి రోడ్డు వేయకుండా ఎన్నికల సమయం రాగానే ప్రతి గ్రామానికి రోడ్డు వేస్తామని ప్రతి గ్రామానికి రోడ్డు శాంక్షన్ అయిందని ప్రజలను మభ్యపెట్టం గత పది సంవత్సరాల నుండి రోడ్లను వేయకుండా ఏం చేసినవ్ భూపాల్ రెడ్డి మీకు రోడ్లు వేయడం చేతకాక ఇప్పుడు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎలాగైనా ప్రభుత్వంతో ఒప్పించి ప్రతి గ్రామానికి ఎలాగైనా రోడ్డు వేస్తామని తెలిసి ఏదో మేము ధర్నా చేస్తేనే రోడ్డు వేశారు అని చెప్పుకోవడానికి తప్ప ఈ ధర్నా దేనికి పనికిరాదని మేము గంటపదంగా చెప్తున్నాము ముందుగా మీ కుమారుడు అయినా రోషన్ రెడ్డి మరియు మీ యొక్క కంపెనీ అయినా జె బి ఆర్ ఇన్ఫ్రా కాంస్ట్రాక్షన్ ద్వారా టెండర్ చేసుకున్న రోడ్లు మరియు పూర్తి చేయని రోడ్డులను ముందుగా పూర్తి చేయండి కావున ఇప్పటినుండి అయినా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన గాని ఎమ్మెల్యే మరియు ఎంపీ గారి పైన గాని తప్పుడు ప్రచారం చేస్తే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో రమేష్ చౌహాన్, సంగన్న న్యాయవాది,పండరి రెడ్డి,మాణిక్యం, మాజీ ఎంపీటీసీలు,నాగబుషన్ రెడ్డి,శివ రెడ్డి,అశోక్ రెడ్డి,వినయ్ మాజీ సర్పంచ్,అంజి రెడ్డి, సంగమేశ్వర్ పాటిల్,శంకర్ మేస్త్రి,మరియు బంద్రంపల్లి, అనంతసాగర్, సత్యగామ, చందాపూర్,జూకల్, గ్రామాల ప్రజలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా మండలాలలో చట్ట వ్యతిరేక ఇసుక తవ్వకాలు మోసపూరితమైన పాసుబుక్కులు సృష్టించి రైతుల పేరిట ఇసుక తవ్వకాలు

**నూగూరు వెంకటాపురం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13**

ములుగు జిల్లా వెంకటాపురం వాజేడు మండల కేంద్రాలలో ఇసుక తవ్వకాలు, చట్ట వ్యతిరేకంగా జరుపుతున్నారని. హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి.తెలుపుతూ.సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా కి, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ కి, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కి , ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, కేంద్ర మంత్రులు అమిత్ షా కి కిషన్ రెడ్డి కి, బండి సంజయ్ కి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రాలు పంపి నట్లు పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. గోదావరి నదిలో మనుషుల శక్తి తో ఇసుక తవ్వకాలు చట్ట ప్రకారం. జరపాలి కాని హెవీ జేసీ బి మెషినరీ లతో నేరుగా 60 అడుగుల లోతుగా ఇసుక తోడి రాత్రులు కూడా రవాణా చేసి ప్రకృతి సమతుల్యాన్ని నాశనం చేస్తున్నారు. అని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొన్ని దొంగ పాస్ బుక్ లను సృష్టించి రైతుల పేరిట ఇసుక తవ్వకాలు జరిపి కోట్ల రూపాయలు అధికారులు ఇసుక కాంట్రాక్టర్లు దోచుకుని ప్రజలకు భవిష్యత్ లో నీటి బోర్లు రైతులు పంట సాగునీరు భూ గర్భ జలాలు నుండి రాకుండా ఇసుక తవ్వకాలు జరిపి కోట్ల రూపాయలు నిధులు దోచు కుంటు న్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. సర్వే నంబర్ లు తప్పుగా చూపించి రెవెన్యూ అధికారులు, సర్వేయర్ సహాయం తో దొంగ సర్వే నంబర్ లు సృష్టించి చనిపోయిన వారి పేరు మీద దొంగ పాస్ బుక్ లను సృష్టించి రైతుల ఆర్థిక వ్యవస్థ ను దెబ్బ టీ స్తున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ములుగు జిల్లాలో ప్రతీ రోజూ వెంకటాపురం వాజేడు మండలంలోని నుండి రెండు వేల ఇసుక తవ్వకాలు రవాణా చేసి ప్రకృతి వనరులు దెబ్బ తీస్తూ న్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాది




# బయ్యక్కపెట్ లో ఘనంగా సమ్మక్క జాతర..



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తాడ్వాయి : ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతర అయినటువంటి మినీ జాతర లో భాగంగా గురువారం సమ్మక్క వనదేవత పుట్టిన ఊరు అయినా (పుట్టుపూర్వ) బయ్యక్కపెట్ గ్రామంలో చంద వంశీయులు తలపతులు ఘనంగా నిర్వహించారు. దేవుని గుట్ట నుండి సమ్మక్కను కుంకుమ భరణి రూపంలో సమ్మక్కను తీసుకొని, ఆదివాసి ఆచార సంప్రదాయాల ప్రకారం దేవుని గుట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి గద్దెల పైకి తీసుకొచ్చి ప్రతిష్టించారు.సమ్మక్క వనదేవతను ఆడబిడ్డలుగా కొలిచే చందవంశీలు సమ్మక్క పూజారులు, వడ్డెలు ప్రతిష్టాపించారు. సమ్మక్క దేవతకు భక్తులు గ్రామస్తులు గ్రామ పెద్దలు మహిళలు స్వాగతం పలికారు. భారీ బందోబస్తు మధ్య ఆదివాసీలు సమ్మక్క పూజారు వడ్డలు వనదేవత సమ్మక్కనం గద్దెలపైకి చేర్చారు. బయట పేటలోని మినీ జాతర లో సమ్మక్క జాతర ఘట్టాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దేవుని గుట్ట నుంచి బయ్యక్కపెట్ లో గద్దెలపై ప్రతిష్టాపించే ఆదివాసీ జాతర ప్రధాన ఘట్టం ఉద్విఘ్నంగా సాగింది. శివసత్తులు పూనకాలతో ఊగారు. ముక్కుల కోసం తెచ్చుకున్న ఒడి బియ్యాన్ని దారిలో సమ్మక్క రూపంపై వెదజల్లారు. అనంతరం పూజాలు సమ్మక్కను గద్దెపైకి చేర్చారు. సమ్మక్క గద్దె పైకి వచ్చే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. మొదట బయ్యక్కపేట చందవంశీలు తలపదలు, గ్రామస్తులు మొక్కలు చెల్లించుకున్నారు. మినీ జాతర 15 వరకు జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శనం చేసుకుని వెళ్లాల్సిందిగా పూజారులు కోరారు.

బయ్యక్కపేట గ్రామంలో సమ్మక్క వనదేవతకు మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు మినీ జాతరలో భాగంగా సమ్మక్క వనదేవత పుట్టిన ఊరైన బయక్కపేటలో చంద్రవంశీలు తళపతు నిర్వహించే సమ్మక్క జాతరకు గురువారం మంత్ర సీతక్క కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క వన దేవత ప్రసాదం అందిస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూజారులు చందవంశీయులు తలపతులు చంద గోపాల్ రావు, చందా రఘుపతిరావు, చంద కళ్యాణ్, చంద పరమయ్య, గణేష్, వెంకటేశ్వర్లు, వడ్డెలు చలమయ్య, కృష్ణారావు, సమ్మయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# జవాన్ మనోజ్‌పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి: కేవీపీఎస్ పరుశురాములు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం : ఖమ్మం జిల్లా బోనకల్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బుదాల మనోజ్ పై మొన్న రాత్రి చింతకాని పోలీస్ స్టేషన్లో దాడి చేసిన ఘటనపై దాడికి పాల్పడిన అగ్రకుల పెత్తందారుడు ఇమ్మినేని రమేష్ పై ఎస్సి ఎస్టీ కేసుతోపాటు హత్యానేరం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురములు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పరుశురములు మాట్లాడుతూ ప్రజలకు రక్షణ ఉండే పోలీస్ స్టేషన్ లోనే పోలీసులు చూస్తుండగానే దళిత ఆర్మీ జవాన్ పై దాడి చేసి, కులం పేరుతో దూషించిన గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయిలను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ సరిహద్దుల్లో పని చేసిన వ్యక్తిని కులంపేరుతో దూషించడం పోలీసు స్టేషన్ లొనే దౌర్జన్యం చేయడాన్ని పోలీసులు ఏ మాత్రం ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవలన్నారు. ఇప్పటికే కేసులో ఉన్నటువంటి ఉమ్మినేని రమేష్ అనే వ్యక్తి గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన మరో దళిత యువకులైనటువంటి దారెల్లి వంశీ, ముత్తారపు నవీన్, నారపోగు హరీష్, ఆదూరి గోపిలను నాకు మద్దతుగా వీడియోలో చెప్పకపోతే చంపుతాం అని రమేష్ బెదిరిస్తున్నాడని చెప్పారు. ఉమ్మినేని రమేష్ ని అరెస్టు చేయకపోతే ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు అరాచకవాది రమేష్ నుండి దళిత యువకులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.



# పార్లమెంటులోకి వచ్చిన కొత్త ఆదాయ పన్ను బిల్లు కీలక మార్పులు ఇవే

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ లోక్‌సభలో కొత్త ఆదాయ పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. ఈ కొత్త చట్టం 6 దశాబ్దాల నాటి ఆదాయ పన్ను చట్టాన్ని భర్తీ చేస్తుంది. బిల్. 2025 ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ఈ రోజు (గురువారం, 13 ఫిబ్రవరి బిల్ .2025) లోక్‌సభలో కొత్త ఆదాయ పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. దీనికిముందు, 07 ఫిబ్రవరి 2025న, కేంద్ర మంత్రివర్గం ఈ బిల్లును ఆమోదించింది. కొత్త ఆదాయ పన్ను బిల్లు, ప్రస్తుతం ఉన్న దాదాపు 60 ఏళ్ల నాటి ఆదాయ పన్ను చట్టం 1961 స్థానంలో మనుగడలోకి వస్తుంది. పన్ను వ్యవస్థను సరళంగా, పారదర్శకంగా మరింత ప్రభావవంతంగా మార్చడం కొత్త బిల్లు ఉద్దేశం. కొత్త ఆదాయ పన్ను బిల్లులోని ప్రతిపాదిత సంస్కరణలు 'పన్ను సంవత్సరం' వాడకం కొత్త బిల్లు 'అసెస్‌మెంట్ ఇయర్' అనే పదాల స్థానంలో పన్ను సంవత్సరం. పదాలను తీసుకొస్తుంది. పన్ను సంవత్సరం ఏప్రిల్ 01 నుంచి మార్చి 31 వరకు, 12 నెలల కాలం ఉంటుంది. కొత్త వ్యాపారాలకు పన్నులిపార్లమెంటులోకి వచ్చిన కొత్త ఆదాయ పన్ను బిల్లు కీలక మార్పులు ఇవేలి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ లోక్‌సభలో కొత్త ఆదాయ పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. ఈ కొత్త చట్టం 6 దశాబ్దాల నాటి ఆదాయ పన్ను చట్టాన్ని భర్తీ చేస్తుంది. 2025 ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ఈ రోజు (గురువారం, 13 ఫిబ్రవరి 2025) లోక్‌సభలో కొత్త ఆదాయ పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. దీనికిముందు, 07 ఫిబ్రవరి 2025న, కేంద్ర మంత్రివర్గం ఈ బిల్లును ఆమోదించింది. కొత్త ఆదాయ పన్ను బిల్లు, ప్రస్తుతం ఉన్న దాదాపు 60 ఏళ్ల నాటి ఆదాయ పన్ను చట్టం 1961 స్థానంలో మనుగడలోకి వస్తుంది. పన్ను వ్యవస్థను సరళంగా, పారదర్శకంగా – మరింత ప్రభావవంతంగా మార్చడం కొత్త బిల్లు ఉద్దేశం.

కొత్త ఆదాయ పన్ను బిల్లులోని ప్రతిపాదిత సంస్కరణలు

'పన్ను సంవత్సరం' వాడకం: కొత్త బిల్లు 'అసెస్‌మెంట్ ఇయర్' అనే పదాల స్థానంలో 'పన్ను సంవత్సరం' పదాలను తీసుకొస్తుంది. పన్ను సంవత్సరం ఏప్రిల్ 01 నుంచి మార్చి 31 వరకు, 12 నెలల కాలం ఉంటుంది. కొత్త వ్యాపారాలకు పన్ను సంవత్సరం కొత్త వ్యాపారం లేదా వృత్తిని ప్రారంభించినట్లయితే, దాని పన్ను సంవత్సరం ఆ రోజు నుంచి ప్రారంభమై అదే ఆర్థిక సంవత్సరం చివరిలో ముగుస్తుంది. మెరుగైన చట్టపరమైన భాష కొత్త బిల్లు చట్టపరమైన పదాలను సరళీకరించింది, పెద్ద వాక్యాలను కుదించింది సామాన్యులు కూడా అర్థం చేసుకునేలా మార్చింది. పేజీలు కుదింపు ప్రస్తుత చట్టంలో ఉన్న 823 పేజీలకు బదులుగా, కొత్త ఆదాయ పన్ను బిల్లును 622 పేజీలలో తయారు చేశారు. ఛాప్టర్లు / సెక్షన్లలో పెరుగుదల బిల్లులోని అధ్యాయాల సంఖ్య ప్రస్తుత చట్టం కొత్త బిల్లులో 23గానే ఉంది. కానీ, సెక్షన్ల సంఖ్య 298 నుంచి 536కి పెరిగింది. షెడ్యూళ్లలో పెరుగుదల: షెడ్యూల్‌ల సంఖ్య ప్రస్తుత చట్టంలో 14 ఉంటే, బిల్లులో 16కు పెరిగింది. సంక్లిష్ట నిబంధనలు పాత చట్టంలో ఉన్న సంక్లిష్ట వివరణలు – నిబంధనలను కొత్త బిల్లులో తొలగించారు. దీనివల్ల, వాటిని అర్థం చేసుకోవడం సులభం అవుతుంది. వర్చువల్ డిజిటల్ ఆస్తులపై కఠినమైన నియమాలు: క్రిప్టో కరెన్సీల వంటి వర్చువల్ డిజిటల్ ఆస్తులను ఇప్పుడు నాన్ వెల్లడించని ఆదాయం కింద పరిగణిస్తారు. పన్ను ఎగవేతను అరికట్టడానికి చర్యలు పారదర్శకతను పెంచడానికి పన్ను ఎగవేతను అరికట్టడానికి డిజిటల్ లావాదేవీలు, క్రిప్టో ఆస్తులపై కఠినమైన నిబంధనలు అమలు చేస్తారు. పన్ను చెల్లింపుదారుల చార్టర్: కొత్త బిల్లులో పన్ను చెల్లింపుదారుల చార్టర కూడా ఉంది. ఇది, పన్ను చెల్లింపుదారుల హక్కులను కాపాడుతుంది, పన్ను పరిపాలనను పారదర్శకంగా చేస్తుంది.

కొత్త ఆదాయ పన్ను బిల్లును ఎందుకు ప్రవేశపెట్టారు?

ప్రస్తుత ఆదాయ పన్ను చట్టం 1961లో అమలులోకి వచ్చింది. ఇది ఆరు దశాబ్దాల నాటిది కావడం వల్ల సాంకేతికంగా సంక్లిష్టంగా – ఆచరణాత్మకంగా ఇబ్బందికరంగా మారింది. దీనిలో కాలానుగుణంగా మార్పులు చేసినప్పటికీ, అది నేటి డిజిటల్ / ఆధునిక ఆర్థిక వ్యవస్థకు పూర్తి అనుకూలంగా లేదు. కాలక్రమేణా భారత ఆర్థిక వ్యవస్థలో అనేక ప్రధాన మార్పులు వచ్చాయి, కానీ పన్ను వ్యవస్థలో ఇప్పటికీ పాత నిర్మాణమే ఉంది. ఈ కారణంగా, పన్ను చెల్లింపుదారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడానికి, పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడానికి, సమ్మతి ప్రక్రియను సులభంగా మార్చడానికి భారత ప్రభుత్వం కొత్త ఆదాయ పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టింది.

పాత చట్టంలోని సమస్యలు

సంక్లిష్టమైన పన్ను నియమాలను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు పన్ను రిటర్నులను దాఖలు చేయడంలో పాటించడంలో పరిపాలనాపరమైన ఇబ్బందులు పెరిగాయి పన్ను వివాదాల పరిష్కారం చాలా నెమ్మదిగా, సంక్లిష్టంగా ఉంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు తగ్గట్లుగా సరైన నిబంధనలు లేవు కొత్త పన్ను చట్టం వల్ల సామాన్యులకు ప్రయోజనం ఏంటి?

2025 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పన్ను శ్లాబులను ప్రకటించారు, రూ. 12 లక్షల వరకు వార్షిక ఆదాయానికి మిహాయింపు ఇచ్చారు. ఇది, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం ఇస్తుంది. దీంతో పాటు, పన్ను దాఖలు సులభతరం అవుతుంది, కాగితపు పని తగ్గుతుంది, ఆన్‌లైన్ టాక్స్ రిటర్న్ దాఖలుకు ప్రోత్సాహం పెరుగుతుంది. కొత్త పరిష్కార యంత్రాంగం పన్ను వివాదాలను త్వరగా పరిష్కరిస్తుంది. కొత్త చట్టం అమల్లోకి వస్తే, డిజిటల్ చెల్లింపులు %ఆ% వ్యాపారాలకు మరింత ప్రోత్సహం లభిస్తుంది. సంవత్సరం: కొత్త వ్యాపారం లేదా వృత్తిని ప్రారంభించినట్లయితే, దాని పన్ను సంవత్సరం ఆ రోజు నుంచి ప్రారంభమై అదే ఆర్థిక సంవత్సరం చివరిలో ముగుస్తుంది.

మెరుగైన చట్టపరమైన భాష: కొత్త బిల్లు చట్టపరమైన పదాలను సరళీకరించింది, పెద్ద వాక్యాలను కుదించింది – సామాన్యులు కూడా అర్థం చేసుకునేలా మార్చింది.

పేజీలు కుదింపు ప్రస్తుత చట్టంలో ఉన్న 823 పేజీలకు బదులుగా, కొత్త ఆదాయ పన్ను బిల్లును 622 పేజీలలో తయారు చేశారు.

ఛాప్టర్లు – సెక్షన్లలో పెరుగుదల: బిల్లులోని అధ్యాయాల సంఖ్య ప్రస్తుత చట్టం కొత్త బిల్లులో 23గానే ఉంది. కానీ, సెక్షన్ల సంఖ్య 298 నుంచి 536కి పెరిగింది.

షెడ్యూళ్లలో పెరుగుదల షెడ్యూల్‌ల సంఖ్య ప్రస్తుత చట్టంలో 14 ఉంటే, బిల్లులో 16కు పెరిగింది.

సంక్లిష్ట నిబంధనలు: పాత చట్టంలో ఉన్న సంక్లిష్ట వివరణలు నిబంధనలను




కొత్త బిల్లులో తొలగించారు. దీనివల్ల, వాటిని అర్థం చేసుకోవడం సులభం అవుతుంది.

వర్చువల్ డిజిటల్ ఆస్తులపై కఠినమైన నియమాలు. క్రిప్టో కరెన్సీల వంటి వర్చువల్ డిజిటల్ ఆస్తులను ఇప్పుడు నాన్ వెల్లడించని ఆదాయం కింద పరిగణిస్తారు.

పన్ను ఎగవేతను అరికట్టడానికి చర్యలు పారదర్శకతను పెంచడానికి – పన్ను ఎగవేతను అరికట్టడానికి డిజిటల్ లావాదేవీలు, క్రిప్టో ఆస్తులపై కఠినమైన నిబంధనలు అమలు చేస్తారు.

పన్ను చెల్లింపుదారుల చార్టర్: కొత్త బిల్లులో పన్ను చెల్లింపుదారుల చార్టర్ కూడా ఉంది. ఇది, పన్ను చెల్లింపుదారుల హక్కులను కాపాడుతుంది, పన్ను పరిపాలనను పారదర్శకంగా చేస్తుంది.

కొత్త ఆదాయ పన్ను బిల్లును ఎందుకు ప్రవేశపెట్టారు?

ప్రస్తుత ఆదాయ పన్ను చట్టం 1961లో అమలులోకి వచ్చింది. ఇది ఆరు దశాబ్దాల నాటిది కావడం వల్ల సాంకేతికంగా సంక్లిష్టంగా ఆచరణాత్మకంగా ఇబ్బందికరంగా మారింది. దీనిలో కాలానుగుణంగా మార్పులు చేసినప్పటికీ, అది నేటి డిజిటల్ –ఆధునిక ఆర్థిక వ్యవస్థకు పూర్తి అనుకూలంగా లేదు. కాలక్రమేణా భారత ఆర్థిక వ్యవస్థలో అనేక ప్రధాన మార్పులు వచ్చాయి, కానీ పన్ను వ్యవస్థలో ఇప్పటికీ పాత నిర్మాణమే ఉంది. ఈ కారణంగా, పన్ను చెల్లింపుదారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడానికి, పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడానికి, సమ్మతి ప్రక్రియను సులభంగా మార్చడానికి భారత ప్రభుత్వం కొత్త ఆదాయ పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టింది.

పాత చట్టంలోని సమస్యలు

సంక్లిష్టమైన పన్ను నియమాలను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు పన్ను రిటర్నులను దాఖలు చేయడంలో పాటించడంలో పరిపాలనాపరమైన ఇబ్బందులు పెరిగాయి పన్ను వివాదాల పరిష్కారం చాలా నెమ్మదిగా, సంక్లిష్టంగా ఉంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు తగ్గట్లుగా సరైన నిబంధనలు లేవు

కొత్త పన్ను చట్టం వల్ల సామాన్యులకు ప్రయోజనం ఏంటి? 2025 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పన్ను శ్లాబులను ప్రకటించారు, రూ. 12 లక్షల వరకు వార్షిక ఆదాయానికి మిహాయింపు ఇచ్చారు. ఇది, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం ఇస్తుంది. దీంతో పాటు, పన్ను దాఖలు సులభతరం అవుతుంది, కాగితపు పని తగ్గుతుంది, ఆన్‌లైన్ టాక్స్ రిటర్న్ దాఖలుకు ప్రోత్సాహం పెరుగుతుంది. కొత్త పరిష్కార యంత్రాంగం పన్ను వివాదాలను త్వరగా పరిష్కరిస్తుంది. కొత్త చట్టం అమల్లోకి వస్తే, డిజిటల్ చెల్లింపులు – వ్యాపారాలకు మరింత ప్రోత్సహం లభిస్తుంది.

# మణిపూర్ లో రాష్ట్రపతి పాలన

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్ర హెూం శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది, గవర్నర్ నివేదిక ఆధారంగా రాష్ట్రపతి పాలనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఆర్టికల్ 356 అనుసరించి రాష్ట్రపతి పాలనకు గవర్నర్ అజయ్ కుమార్ బల్లా సిఫార్సు చేశారు. మేరకు ఆ రాష్ట్రంలో కేంద్రం రాష్ట్రపతి పాలన విధించిం ది. ఈ మేరకు కేంద్ర హెూంశాఖ ఈరోజు సాయంత్రం నోటిఫికేషన్ జారీ చేసింది. గవర్నర్ పరిధిలోకి అన్ని అధికారాలు తీసుకు వస్తూ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇటీవలే మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.గత రెండేళ్లుగా తీవ్ర అశాంతి నెలకొన్న బీజేపీ పాలిత మణిపూర్ లో బీరేన్ సింగ్ ఆదివారం తన పదవికి రాజీనామా చేయడంతో రాజకీయంగా అనిశ్చితి ఏర్పడింది. సోమవారం నుంచి జరగాల్సిన అసెంబ్లీ సమావేశాలను రద్దు చేస్తూ గవర్నర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. బీరేన్ సింగ్ తర్వాత ముఖ్యమంత్రిగా ఎవరినీ ఎంపిక చేయాలో బీజేపీ అధిష్ఠానం తేల్చుకోలేకపోతున్నది. దీంతో కేంద్రానికి రాష్ట్రపతి పాలన విధించడమొక్కటే ప్రత్యామ్నాయంగా కనిపించినట్లు ఉంది.



# అమరావతి శిల్ప సంపదను అమరావతికి తీసుకురావాలి



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి చెన్నైలోని ఎగ్మోర్ మ్యూజియంలో అమరావతి బౌద్ధ శిల్ప సంపదను సందర్శించిన అఖిలభారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అమరావతి శిల్ప సంపదకు ప్రపంచవ్యాప్తంగా ఎనలేని ఖ్యాతి నవ్యాంధ్ర నూతన రాజధాని అమరావతికి వాటిని తరలించాలి 1885 లోనే బ్రిటిష్ వారు అమరావతి నుంచి మద్రాసు కు తీసుకొచ్చారు మన అమరావతి సంపద మనవద్దనే ఉండాలి డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఈ రోజున చెన్నై లోని ప్రముఖ స్టేట్ మ్యూజియం ను సందర్శించి అక్కడ ఉన్న అపురూపమైన బౌద్ధ శిల్ప సంపదను తిలకించిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అమరావతి శాతవాహనులు, బౌద్ధులు, జైనులు, హిందువులకు పవిత్ర స్థలం సాక్షాత్తు గౌతమ బుద్ధుడు కాలచక్ర ప్రవచనం చేసిన పుణ్యస్థలం అంతటి గొప్ప ప్రాంతానికి చెందిన అద్భుత కళాఖండాలు శిల్పాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి బ్రిటిష్ వారు అమరావతి శిల్ప సంపదను అద్భుత కళాఖండాలను తొలుత అమరావతి నుంచి మద్రాస్ కు అక్కడ నుంచి లండన్ కు తీసుకువెళ్లారు కొన్ని శిల్పాలు అమెరికాలో కొన్ని శిల్పాలు జర్మనీలో కూడా ఉన్నాయి ఎన్ని శిల్పాలు ఢిల్లీ మ్యూజియంలో కొన్ని శిల్పాలు కలకత్తా మ్యూజియంలో ఉన్నాయి వెలకట్టలేని సంపద అమరావతి సొంతం దాదాపు 500 అద్భుత కళాఖండాలు చెన్నైలోని ఎగ్మోర్ మ్యూజియంలో కొన్ని గ్యాలరీలో ఉన్నాయి.


కొంత ముఖ్యమైన శిల్ప సంపద గేలరీ తాళం వేసి రెన్యువేషన్ అని చెప్పి క్లోజ్ చేసి ఉన్నాయి మ్యూజియంలో గౌతమ బుద్ధుని పాదుకలు, సింహాలు, పూర్ణ ఘట్టాలు, అమరావతి స్తూపం స్లాబ్ మరియు ముఖ్యమైన స్లాబులు ఉన్నాయి అమరావతికి చెందిన అద్భుత శిల్ప సంపద ప్రపంచంలో ఎక్కడా ఉండదు అని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అన్నారు గతంలో 2017 వ సంవత్సరంలో శిల్ప సంపదను రప్పించే దానికి ప్రయత్నాలు జరిగినా సమయాభావం వల్ల తరువాత ప్రభుత్వం మారినందున వీలుపడలేదు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అప్పట్లో లండన్ కూడా వెళ్లి శిల్ప సంపదను తిలకించినారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వ0 ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి విషయాన్ని తీసుకువెళ్తాను అని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు

# అడవులపై అదాని పడగ!

గ్రేటర్ విశాఖ .నివాస్ న్యూస్ ప్రతినిధి అటవీ గ్రామాలు, ప్రాంతాలే కాదు ఏజెన్సీ రాష్ట్రాలన్నిటినీ దేశ పారిశ్రామిక దిగ్గజం అదాని పరం చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. తాను చేసిందే 'ధర్మ సంస్థాపనం' అనే సూక్తులు వల్లెవేస్తూ ప్రకృతి సిద్ధమైన కొండలను కొల్లగొడుతూ గిరిజన సంపదలను దోచిపెట్టేందుకు సిద్ధమైంది. అడవుల్లో అడిగేవారెవ్వరూ ఉండరని ఇష్టారాజ్య పాలన సాగిస్తోంది. మావోయిస్టుల ఏరివేత వెనుక మర్మం కూడా కార్పొరేట్లకు సేవ చేయడానికేనని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అదాని గ్రూప్ సంస్థకు అన్ని మార్గాలనూ సుగమం చేస్తూ కేంద్రంలోని బిజెపి సర్కారు గిరిజన హక్కులను కాలరాస్తోంది. ఒడిశా జియలాజికల్ సర్వే అథారిటీ సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం బలంగీర్ కొండ (గంధమదన పర్వతం)పై బాక్సైట్, ఇతర ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని గతంలోనే నివేదిక ఇచ్చింది. దీంతో, అదాని గ్రూపు ఈ పర్వతంపైగల రూ.2.60 లక్షల కోట్ల విలువైన బాక్సైట్ ఖనిజ సంపద దోపిడీకి సిద్ధమయ్యారు. ఈ చర్య ఏకంగా గిరిజనాన్ని ఏజెన్సీ రాష్ట్రాల నుంచి తరిమేసేలా తయారైంది. ఇప్పటికే దేశంలోని పోర్టులు, ఎయిర్ పోర్టులు అదానీ సొంతం అవుతున్నాయి. గ్రీన్ ఎనర్జీ పేరుతో విశాఖ ఉమ్మడి జిల్లా పూడిమడక అదానీ హైడ్రోజన్ హబ్‌కు 1200 ఎకరాలు భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వ చూడడంతో భూములు, కొండలన్నీ అదాని పాదాక్రాంతం అవుతున్నట్టే లెక్క. అనకాపల్లి వద్ద పరవాడ ఎన్‌టిపిసిలో బొగ్గు కాంట్రాక్టులన్నిటినీ దక్కించుకునేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం సహకరించింది. తాజాగా ఎపి మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నష్టం చేసే నిర్ణయాన్ని చంద్రబాబు ప్రభుత్వం ఈ నెల రెండున తీసుకుంటూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సులియారీ గనిలోని ఎపిఎండిసికి చెందిన బొగ్గును అదానీకి మరో ఏడాది పాటు పొడిగిస్తూ (టెండరు పిలవకుండా) పోటీ లేకుండా అడ్డగోలుగా కొట్టేసే అవకాశం కల్పిస్తూ ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

గంధమదన పర్వతం ప్రత్యేకత బాక్సైట్ గనే

బాక్సైట్ ఉన్న గంధమదన పర్వతానికి ఆంజనేయుడి సంజీవుని పర్వతం అని పేరుంది. సూదిగా ఉండడంతో సూది కొండ అని స్థానికులు పిలుస్తుంటారు. అక్కడ ఆంజనేయుడు ఉంటాడనే నమ్మకంతో ఈ కొండకు దూరం నుంచి మొక్కుతుంటారు.



ఈ కొండ అదానీపరం అవుతుందన్న సంగతి వీరికి తెలియదు. ప్రపంచంలో లభ్యమయ్యే బాక్సైట్‌లో 50 శాతం ఒడిశాలోనే నాణ్యమైనది ఉందన్నది బ్రిటిష్ వారు గతంలో చేసిన సర్వే ద్వారా తెలుస్తోంది. ఛత్తీస్‌గఢ్‌లోని మాంగనీసు, ఇతర ఖనిజాలకోసం ఒడిశా కొండలపై బిజెపి కన్ను అందుకే పడింది. ముఖ్యంగా ఒడిశా ప్రభుత్వ జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా చేసిన సర్వే ప్రకారం మాంగనీసు, మెలనైట్, బొగ్గు, డోలమైట్, నికెల్, మెగ్నీషియం, సీసం, గ్రానైట్ వంటివి ఇదే ప్రాంతంలో మిగతా కొండలపైనా లభ్యమవుతున్నాయి. బలంగీర్ కొండపై మాత్రం ఇనుప ఖనిజం, బాక్సైట్ విరివిగా ఉన్నందున అదాని ఎంట్రీ ఇచ్చాడని తెలుస్తోంది. ఈ కొండ ఎక్కాలంటే కాలినడకన 4 నుంచి 5 గంటలు పడుతుంది. కొండపై బిజెపి హయాంలోనే 2017లో హెలిప్యాడ్ నిర్మించి ఉంచారు.

శర వేగంగా రాయపూర్–విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ వే

విశాఖపట్నం– రాయపూర్ ఆరు లేన్ల ఎక్స్‌ప్రెస్ వే అదాని వ్యాపార సామ్రాజ్య విస్తరణకు దోహదపడేదే. 2017లోనే మోడీ ప్రభుత్వం ఆమోదించింది. 2025 నాటికి సిద్ధం చేసేశారు.

# అమెరికాలో కోడిగుడ్ల కొరత..

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 13

హైదరాబాద్ : అమెరికాలో కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇటీవల వీటి ధరలు 15శాతం పెరగ్గా.. ఈ ఏడాదిలో మరో 20శాతం పెరిగే అవకాశాలున్నట్లు అంచనా. దేశవ్యాప్తంగా వీటి లభ్యత భారీగా తగ్గడమే ఇందుకు కారణం. అనేక స్టోర్లలో 'లిమిటెడ్ స్టాక్' బోర్డులే కనిపిస్తుండగా.. కొన్ని చోట్ల 'నో ఎగ్స్' బోర్డులు దర్శనమిస్తుండటం గమనార్హం. దీంతో గుడ్ల విక్రయంపై పరిమితి విధిస్తున్న స్టోర్లు ఒక్కరికి గరిష్ఠంగా రెండు, మూడు ట్రేలు మాత్రమే ఇస్తున్నాయి. అమెరికాలో కొంతకాలంగా బర్డ్ ఫ్లూ వ్యాప్తి పెరిగింది. దీంతో గతేడాది ఒక్క డిసెంబర్‌లోనే సుమారు 2.3కోట్ల కోళ్లను వధించినట్లు అమెరికా వ్యవసాయశాఖ గణాంకాలు పేర్కొన్నారు. ఒహాయో, మిస్సోరీలలో దీని ప్రభావం అధికంగా కనిపిస్తోంది. అమెరికా లేబర్ బ్యూరో లెక్కల ప్రకారం.. గతేడాది జనవరిలో డజను కోడిగుడ్ల ధర 2.52డాలర్లుగా



ఉండగా.. డిసెంబర్ నాటికి అది 4.15లకు పెరగగా, ఇప్పుడది 7.34 డాలర్లుకు చేరింది. రానున్న రోజుల్లోనూ మరింత ప్రియమయ్యే సూచనలు కనిపిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.